ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
సోమవారం 15, జులై 2024 8 పేజీలు



2 లో..

# భట్టి ఇలాఖాలో..
# రైతన్నల గోస

## నిర్లక్ష్యపు నీడలో రెవెన్యూ అధికారులు

భూ సమస్యల ఊబిలో అన్నదాతలు

భట్టిని అప్రతిష్ట పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్న అధికారులు

ఖాకీ బాసులకు తలనొప్పిగా మారిన భూ వివాదాలు

పరిష్కరించడంలో విఫలమవుతున్న రెవెన్యూ అధికారులు

పోలీస్ స్టేషన్లలో కుప్ప తెప్పలుగా భూ వివాద ఫిర్యాదులు

గత్యంతరం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతన్నలు

రిజిస్ట్రేషన్‌లకే పరిమితమైన తహశీల్దార్‌లు

డిప్యూటీ సీఎం చొరవ చూపాలని రైతన్నలు విజ్ఞప్తి

చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు

చింతకాని, ప్రభాతవార్త

# కట్టుకున్నోడే కాలయముడు

కన్నతండ్రి కర్కశత్వం

వివాహేతర సంబంధమే ముగ్గురు బలికి కారణం

భార్యకు డ్రగ్స్‌బలవంతంగా వినియోగం

మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్

రోడ్డు ప్రమాదంగా చిత్రికరించిన ఘటన

వార్త అక్షర సత్యం నిర్ధారణ



2 లో..









# భట్టి ఇలాఖాలో... రైతన్నల గోస

**భూ సమస్యల ఊబిలో అన్నదాతలు**

**భట్టిని అప్రతిష్ట పాలు చేసే విధంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**ఖాకీ బాసులకు తలనొప్పిగా మారిన భూ వివాదాలు**

**పరిష్కరించడంలో విఫలమవుతున్న రెవెన్యూ అధికారులు**

**పోలీస్ స్టేషన్లలో కుప్ప తెప్పలుగా భూ వివాద ఫిర్యాదులు**

**గత్యంతరం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతన్నలు**

**రిజిస్ట్రేషన్లకే పరిమితమైన తహాశీల్దార్లు**

**డిప్యూటీ సీఎం చొరవ చూపాలని రైతన్నలు విజ్ఞప్తి**

**చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు**

**చింతకాని, జూలై 14, ప్రభాతవార్త ః**

దేశానికి అన్నం పేట్టే రైతన్నలు నిత్యం భూ సమస్యలలో కొట్టుమిట్టాడుతున్న గాని ప్రభుత్వ పాలకులు పట్టించుకునే వారే లేరు.... మా భూమిని వేరే వ్యక్తులు పట్టాదార్ పాస్ పుస్తకం చేయించుకున్నారని... మా భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం మా పేరు మీద కాకుండా వేరే వ్యక్తులు వక్రమార్గంలో ఏలా చేయించుకున్నారని సంబంధిత రెవిన్యూ అధికారులు దగ్గరకు వెళ్తే సదరు అధికారులు రైతులు సమస్య పట్టించుకోకుండా మీరు వెళ్ళి ప్రభుత్వం పై పోరాటం చేయండి లేదా ఎవరైతే మీ భూమిని ఆక్రమించుకున్నారో వాళ్ళ దగ్గరికి వెళ్ళి కాళ్ళ వేళ్ళ పడి బ్రతిమాలడినా గాని మేము చేసేది ఏమీ లేదంటూ చేతులెత్తస్తున్న దుస్దితి అధికారులలో నెలకొంది. ఆ విధంగా ఉచిత సలహాలు ఇస్తూ పొంతన లేని సమాధానాలతో పబ్బం గడుపుకుంటున్నా రెవిన్యూ అధికారుల తీరు అన్నదాతల్లో అసహనం నింపుటమే కాకుండా మనస్దాపనకు గురై ఆత్మహత్యలు చేసుకొనే పరిస్దితులకి కారణమవుతున్నారు. రాష్ట్రంలో రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో రైతుల ఆత్మహత్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కానీ రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం మార్గం దొరకటం లేదు. రాష్ట్ర ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్నటువంటి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిద్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో రైతుల గోస అంతా... ఇంతా... కాదు... భూ సమస్యలను పట్టించుకోవల్సిన రెవిన్యూ అధికారులు పట్టించుకోక పోగా నిర్లక్ష్యపు సమాధానాలతో ఆఫీసులకే పరిమితం కావడంతో భూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధికారులు క్షేత్రస్దాయిలో వెళ్ళకపోవడం... వెళ్ళినా గాని ప్రేక్షక పాత్ర పోషించుట వలనే అక్రమణదారులకు కాసుల కొసం కొమ్ము కాస్తున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు ప్రభుత్వ రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేసి వారు పడుతున్న కష్టాలు ఎవ్వరికి చెప్పుకున్నా గాని పరిష్కరించడం కోసం రెవిన్యూ శాఖాధికారులు "దున్నపోతు మీద వాన కురిసిన" చందంగా వ్యవహరించడమే కాకుండా వారు చెపుతున్న నిర్లక్ష్యపు సమాధానాలు రైతన్నల ఆగ్రహానికి గురి చేస్తున్నాయన్నారు. అన్నదాతలు కష్టాలు పరిష్కారం చేయకపోగా రైతులు మనోవేదనకు గురి చేస్తున్నారని మండిపడుతున్నారు. రైతన్నలు సంతోషంగా ఉంటే దేశం బాగుంటుందనే నానునుడు వాధనకు విరుద్దంగా కాంగ్రెస్ ప్రబుత్వ హాయాంలో ప్రభుత్వాధికారులు వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎంకి మాయని మచ్చగా మారుతుందనటంలో సందేహం లేదనిపిస్తుంది. బోనకల్లు మండలం గార్లపాడు రెవిన్యూలో రామాపురం గ్రామానికి చెందిన నిరుపేదలకు చెందిన 2ఎకరాల 37కుంటల భూమిని రామాపురం అధికార పార్టీకి చెందిన ఓ కాంగ్రెస్ నేత పేరుతో ఏకంగా పట్టాదారు పాస్ పుస్తకాలు చేయించుకొని 6సంవత్సరాల నుంచి యమదర్జాగా ఆనీటి రాష్ట్ర టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు డబ్బులు, ప్రధానమంత్రి రైతు పథకం ద్వారా మంజూరైన డబ్బులు వంటివి జేబులు నింపుకొని దౌర్భాగ్య పరిస్దితి నెలకొదంటే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు అరాచకాలు హద్దు మీరుతున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిని 30సంవత్సరాల నుంచి మేము అనుభవిస్తున్నామని, మా భూమిని వేరే కాంగ్రెస్ నాయకుడు పేరుతో పట్టాదారు పాసుపుస్తకం ఏలా చేశారని సంబంధిత రెవిన్యూ అధికారులను అడిగితే సదరు అధికారుల దగ్గర సమాధానం లేకుండా పోయింది. ఇష్టారాజ్యంగా కాసుల కోసం కక్కుర్తి పడి ఎవ్వరికి పడితే వాళ్ళకి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయటం పరిపాటిగా మారింది. సరే ఏది జరిగినా మా బూమి మాకు ఇప్పించండి... మహాప్రభు అంటూ రెవిన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా రామాపురం గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగు రైతులు తిరిగినా గాని కనీసం పట్టించుకోకపోగా మా చేతిలో ఏమీ లేదంటూ రెవిన్యూ అధికారులు "నిమ్మకు నిరేత్తినట్లు" వ్యవహరిస్తున్నారని, సదరు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరుపేదలకు చెందిన భూమిని పట్టాదారు పాస్ పుస్తకాలు చేయించుకున్న ఆక్రమణదారులకు మండలంలో అధికార పార్టీకి చెందిన ఓ కాంగ్రెస్ అగ్రనేత అండదండలు పుష్కలంగా ఉండటంతో ఆ నాయకుడు ఏది చెబితే అదే అధికారులు చేస్తుండటంతో మమ్మల్ని ఎవ్వరు ఏం చేయలేరనే రీతిలో వారు చలామని అవుతున్నారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో ఆ కాంగ్రెస్ అగ్రనేత పోలీసులు సమక్షంలోనే హాల్‌చల్ చేసి ఆక్రమణదారుడుకు కొమ్ము కాసి ఆ పట్టాదారు పాస్ పుస్తకం మేము చేసేది లేందంటూ మీరేం చేసుకుంటారో... చేసుకోండంటూ పోలీస్ స్టేషన్ సాక్షిగా సదరు వికలాంగుల రైతులపై బెదిరింపులకు పాల్పడిన పరిస్దితులు కూడా కోకొల్లలు. రాష్ట్రంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి మల్లు భట్టి విక్రమార్కకు ఆక్రమణదారులను వెనకేసుకొని వస్తున్న మండల కాంగ్రెస్ అగ్రనేత పోకడాలు వలన కాంగ్రెస్ పార్టీ తీవ్ర నష్టం వాటిల్లే ఆవకాశాలు సజీవంగా ఉందని... అంతే కాకుండా భట్టి విక్రమార్కకు చెడ్డపేరు తెచ్చే పరిస్దితులు కూడా లేకపోలేదని పార్టీలో కొందరు కాంగ్రెస్ నేతలు చీడపురుగులు తయారైయ్యారని పులువరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పార్టీలతో సంబందం లేకుండా నిష్పక్షపాతంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని ఒకవైపు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు తెలియజేస్తుంటూ మరోవైపు కాంగ్రెస్ నేతలు చేస్తున్న అరాచకపు విధానాలు కొందరు కాంగ్రెస్ పెద్దలకు మారిందనటంలో సందేహం లేదు. రెవిన్యూ అధికారులు ఆ నాయకుడు చెప్పు చేతుల్లోనే ఉంటూ కాలం వెళ్ళబోసుకుంటున్నారు. ఇదిలా ఉండగా చింతకాని మండలం నేరడ గ్రామంలో వ్యాపారాలు చేస్తున్న ఓ బడా నేత దళితుల భూమిని ఆక్రమించుకొని అట్టి భూమికి పెన్సింగ్ వేసుకుంటే కనీసం సర్వే చేసి దళితుల భూమి దళితులకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టవల్సినటువంటి రెవిన్యూ అధికారులు కార్యాలయం వదిలి బయటకు వచ్చే పరిస్దితి లేకుండా పోయిందని, దళిత రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మేము ఎవ్వరికి చెప్పుకుంటే మా సమస్య తీరుస్తారు....? మాకు ఎటు వెళ్ళే గత్యంతరం లేదని చివరికి ఆత్మహత్యలే శరణ్యమంటున్న పరిస్దితి రైతన్నలో నెలకొంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లు భట్టి విక్రమార్కకి రెవిన్యూ అధికారుల తీరు అప్రతిష్టపాలు చేసే విధంగా ఉందని కొందరు బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఈ నియోజకవర్గంలో రైతులు పడే కష్టాలు భట్టి విక్రమార్కకు తెలియటం లేదా..? నియోజకవర్గంలో అధికారులు పనిచేయడం లేదనే ఆలోచన ఎందుకు రావడం లేదని... ఎటు దిక్కుతోచక తీవ్ర మనస్దాపనకు గురై ఆత్మహత్యలే అంటున్నా గాని ఎందుకు స్పందించడం లేదని రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూ సమస్యలను రెవిన్యూ అధికారులు పరిష్కరించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో సదరు రైతుల ఫిర్యాదులు కుప్పతెప్పలుగా ఉండటంతో ఖాకీ బాసులకు తలనొప్పిగా మారాయి. నేర సమస్యల పరిష్కరించాలా..? భూ సమస్యల పరిష్కరించాలో ఎటు తేల్చుకోనే స్దితిలో ఖాకీ బాసులు ఆందోళనకు గురవుతున్నారు.

ఆయా పోలీస్ ఆందోళనకు గురవుతున్నారు. ఆయా పోలీస్ స్టేషన్‌లో భూ సమస్యల వివాదాలు " 3 పువ్వులు 6 కాయలుగా" " నిత్య కళ్యాణం... పచ్చ తోరణం"లా సమస్యలు పుట్టుకొస్తున్నాయి.. కానీ వాటిని పరిష్కరించే నాథుడు కరువయ్యారు. జిల్లాకు " కూతవేటు దూరంలో ఇంత జరుగుతున్నా" గాని జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ఏంటని పలువురు వాపోతున్నారు.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతన్నలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కట్టుకున్నోడే కాలయముడు

**కన్నతండ్రి కర్కశత్వం**

**వివాహేతర సంబంధమే ముగ్గురు బలికి కారణం**

**భార్యకు డ్రగ్స్‌బలవంతంగా వినియోగం**

**మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్**

**రోడ్డు ప్రమాదంగా చిత్రికరించిన ఘటన**

**వార్త అక్షర సత్యం నిర్ధారణ**

**నిందితుడు డాక్టర్ ప్రవీణ్ అరెస్టు**

**కేసును చేదించిన సిఐ తుమ్మలపల్లి శ్రీహరి**

**రఘునాథపాలెం, జులై 14, ప్రభాతవార్త:**

వివాహేతర సంబంధమే కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త కన్నతండ్రే కర్కశత్వంగా వ్యవహరించి కళ్లముందే ముగ్గురుని దారుణంగా హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రికరించిన ఘటనలో ఆ డాక్టర్ పాపం ఎట్టకేలకు పండింది. మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్ పండ్ల రసంలో డ్రగ్స్‌ను వినియోగించి అధిక మోతాదులో భార్యకు కుడిచేతి మణికట్టుపైన ఐవి ఇంజక్షన్ ఇచ్చాడు.స్పృహా కోల్పోయిన తర్వాత ఇద్దరు పిల్లలతో సహా తాను నడుపుతున్న కారును రోడ్డు ప్రమాదంగా చూపుతూ ఏమి ఎరగనట్లుగా పొదల్లోకి తీసుకొని వెళ్లి చిత్రికరించిన సంఘటన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వీ రమణమూర్తి,సిఐ తుమ్మల పల్లి శ్రీహరి,ఎస్సై పోగుల సురేష్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇల్లా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బావోజితండాకు చెందిన డాక్టర్ బానోత్ ప్రవీణ్ కొంతకాలం పాటు హైద్రాబాద్‌లోని జెర్మంటన్ ఆస్పత్రి నందు మత్తుడాక్టర్‌గా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే ఆస్పత్రిలో కేరళకు చెందిన సోని ప్రాన్సిస్ అనే నర్సు అనే అమ్మాయితో అక్రమ సంబందం కొనసాగిస్తూ గుట్టు చప్పుడు కాకుండా అతని వ్యవహారం కొంత కాలం పాటు కొనసాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన భార్య బోడ కుమారి వివాహేతర సంబంధంపై భర్తను నిలదీసిన క్రమంలో తన భార్య పిల్లలు, అడ్డు వస్తున్నారని ఎలాగైనా తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో మట్టుపెట్టాలని పథకం వేశాడు. మే 17వ తేదిన హైద్రాబాద్ నుండి తన సొంత కారు నడుపుకుంటూ భార్య, పిల్లలను తీసుకొని ఖమ్మం చేరుకున్నాడు. మే 28వ తేదిన తనతో పాటు తెచ్చుకున్న డ్రగ్స్ తీసుకొని ఉదయం 10.30గంటల సమయంలో తన భార్యతో ఖమ్మం వచ్చి ఖమ్మంలో పనిముగించుకొని సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి తన స్వగ్రామం బావోజితండాకు బయలుదేరాడు. తన భార్యకు కారు నడుపుతూనే తనకు బాగా వేడి చేసిందని ఇబ్బందిగా ఉందని చెప్పి తాను వెళ్లే దారిలో ఇద్దరం జ్యూస్ తాగుదామని నమ్మించాడు. ఇదే క్రమంలో తన వద్ద ఉన్న కాల్షియం ఇంజక్షన్ తీసుకొంటే తగ్గిపోతుందని నమ్మించి ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్లే మార్గంలో చెరుకురసం త్రాగించి ఏమి ఎరగనట్లుగా స్వగ్రామం బయలు దేరాడు. మరల కొద్ది సేపటికి శరీరంలో వేడి ఎక్కువ అవుతుందని భార్యకు మాయమాటలు చెప్పి కొంత దూరం వెళ్లిన తర్వాత ఇంజక్షన్ ఇస్తాను తగ్గిపోతుందని పడుకోమని చెప్పి కారును కోయచలకవైపు మళ్లించి కొంతదూరం వెళ్లాక మట్టిరోడ్డు రాగానే అక్కడ కారు ఆపి తన భార్యకు మరోసారి తన వద్ద కాల్షియం ఇంజక్షన్‌తోపాటు అప్పటికే వెంట తెచ్చుకున్న డ్రగ్స్‌ను కూడా చూపించి ఇది తీసుకుంటే త్వరగా తగ్గుతుందని నమ్మించి అధిక మోతాదులో వినియోగించాడు. భార్య కుడిచేతి మణికట్టుపైన ఐవి ద్వారా ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత తన భార్య చనిపోయిందని నిర్దారించుకొని వెంటనే కారులో ఉన్న ఇద్దరు పిల్లలు నోరుమూసి గొంతు ఆడకుండా చేసి ఒకరి తర్వాత ఒకరిని చంపివేశాడు. దీనిని రోడ్డు ప్రమాదంగా చిత్రికరించి తనపై ఎలాంటి అనుమానం రాకుండా చేసి కేసును తప్పుదోవ పట్టించి డాక్టర్ ప్రవీణ్ సొంత వాహనం ఏపి39జెఏ1003 మంచుకొండ దాటిన తర్వాత ఎడమవైపుకు ఉన్నపొదల్లోకి తీసుకొని చెట్టుకు గుద్ది ప్రమాదకరంగా చిత్రికరించారు. ఈ ఘటనలో రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి దర్యాప్తు చేపట్టి కేసును చేదించడంలో కీలకంగా వ్యవహారించాడు. జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్‌ను అరెస్ట్ చేశామని సిఐ శ్రీహరి వెల్లడించాడు.



# ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## - ఉద్యమకారులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి



**చంద్రుగొండ, జూలై 14 - ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారుల సంఘం జేఏసీ నాయకులు ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అప్పటి రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడం జరిగిందని అన్నారు. అదే సమయంలో తమపై పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు చేయడం జరిగిందని అన్నారు. అయినా కూడా ఎక్కడ తొలగ్గకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు. కానీ రాష్ట్రం సాధించి పదిసంవత్సరాలు అవుతున్న కూడా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులను కంటికి రెపనపలా కాపాడుకుంటామని చెఇప్పందన్నారు. ఆ మాట ప్రకారం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే చెప్పిందన్నారు. ఆ మాట ప్రకారం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేయాలని, ఉద్యమకారుల పిల్లలకు ప్రభుత్వం ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా ఉద్యమం సమయంలో అలుపెరుగని పోరాటం నిర్వహించి పోలీసు స్టేషన్లలో కేసులు కూడా నమోదు కావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గాదె లింగయ్య, రామిశెట్టి సైదయ్య, షేక్ జాఫర్, శ్రీరాములు రమేష్, చల్లపల్లి రాజా, ఆకుల శ్రీను, గుగులోత్ రమేష్, సుంకర రామారావు, జల్లెల రాము, యాకయ్య, నాబీద్, అన్వర్, సులంగం శ్రీను, జాకీర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాద్యాయులకు అప్‌లోడ్ చేయాలి...



**కారేపల్లి, జూలై 14, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ద్వారా విధులు నిర్వహిస్తున్న తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయులకు అప్‌లోడ్ చేయాలని టీడబ్ల్యుపీ యూనియన్ నాయకులు ఎంపీ నాయక్ మాలోత్ ప్రతాఫ్‌సింగ్, మూకర రాంబాబు అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో శ్రీ కోటమైసమ్మ అమ్మవారి ప్రాంగణ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ట్రైబల్ వెల్ఫేర్ పండిట్స్, పీఈటీ టీచర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దొడ్డ అంజయ్య సబా అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా ట్రైబల్ వెల్ఫేర్ పండిట్స్, పీఈటీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రదాన కార్యదర్శి ఎంపీ నాయక్, మాలోత్ ప్రతాప్‌ఇసంగ్, మూకర రాంబాబు ప్రసంగిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పాఠశాల విద్యా విభాగం వారు రూపొందించిన కర్యు్యలంను యధావిధిగా గిరిజన సంక్షేమ శాఖ కొనసాగిస్తుందన్నారు. అదే విధంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న ప్రతిదీ విద్యార్థికి అందిస్తున్న ప్రత్యేకమైన అలవెన్సులు, పుస్తకాలు, మిడ్డే మిల్స్, స్కూల్ గ్రాంట్, తదితర మౌలిక వసతుల తెలంగాణ పాఠశాల విద్యా విభాగం ద్వారా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పాఠశాలలు అన్నింటికి కూడా యధావిధిగా అందిస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖకు ప్రత్యేకంగా ఏమీ ఉత్తర్వులు లేవు. డీఎస్ఈ లో పండిట్స్ పీఈటీలకు అప్‌లోడ్ చేసిన అదే జీవో అదే సర్క్యులర్ వర్తింపచేస్తూ గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయులకు కూడా అప్‌లోడ్ చేయాలని డిమాండ్ చేశారు. కాని అప్‌లోడ్ అంశం పక్కన పెట్టి డీఎస్ఈ వారు విడుదల చేసిన జీవో సర్క్యులర్ ప్రకారం గిరిజన సంక్షేమ శాఖలో వారి ఉత్తర్వులను అమలు చేస్తూ ప్రమోషన్ ట్రాన్స్‌ఫర్ షెడ్యూల్ విడుదల చేశారు. అయినప్పటికీ సంతోషకరమైన విషయం ప్రభుత్వానికి గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖకు కూడా ట్రాన్స్‌ఫర్ షెడ్యూల్ విడుదల చేసినందుకు ట్రైబల్ వెల్ఫేర్ పండిట్స్, పీఈటీ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాము. ప్రభుత్వానికి గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులకు మా వినతి ఏమనగా డీఎస్ఈ, జీవోతో అదే సర్క్యులర్ మన శాఖకు కూడా వర్తింప చేస్తూ షెడ్యూల్ విడుదల చేసిన మాదిరిగా మాకు కూడా అదే సర్క్యులర్ ప్రకారం అప్‌లోడ్ చేసి న్యాయం చేయాలని, అదే మాదిరిగా 317 జీవో ద్వారా వేరే వేరే జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు స్థానికత కోల్పోకుండా తిరిగి ఏలాంటి షరతులు లేకుండా సొంత జిల్లాకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, ఉండం నాగేందర్‌రావు, రఘునాథ్, కృష్ణ, లీలావతి, కృష్ణవేణి, హైమావతి, నాగమణి, నాగప్రత్యూష, రవి, హరి, రవి, చందు, లక్‌పతి, బాలకృష్ణ, నాగమణి, వీరన్న, వీర్యకుమార్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన నూకల

**పాల్వంచ, జూలై 14 - ప్రభాతవార్త:**

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పాల్వంచ పర్యటనలో భాగంగా కేటీపీఎస్ గెస్ట్ హౌస్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పాల్వంచలోని కరకవాగులో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు గల అంశాలపై సర్వే జరిపించాలని, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు పాల్వంచలో ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కట్టా సోమయ్య, సాంబయ్య, షేక్ షఫీ, వీరమల్ల గణేష్, రాము నాయక్, జల్లారపు నాగేశ్వరరావు, రాములు నాయక్, ఇమ్మాన్యుల్, భార్గవ్, వేమ రాంబాబు, సన్ని తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన కోడూరు

**బచ్చన్నపేట, జూలై 14 ప్రభాతవార్త :**

మండలంలోని కొన్నె గ్రామంలో ద్యాగరి యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయంను కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈసందర్భంగా కడునిరుపేద కుటుంబంలో పుట్టి ఎవరూలేని ప్రతీ పేదింటి వారికి సాయం చేస్తున్న కోడూరు శివకుమార్‌గౌడ్‌ను గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో ఉప్పరి రఘుపతి, ఉప్పరి యాదగిరి, చెవిటి రామయ్య, తాడిచెట్టు భాస్కర్, గోనగళ్ల మాతయ్య, గోనగాళ్ల జగతి,ఉప్పరి సత్తయ్య, నాలుగు గాళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రాట్యుటీ చట్టం ప్రకారం అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ ఇవ్వాలి




**పాల్వంచ టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:**

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ ప్రకారం రిటైర్మెంట్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అప్పారావు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో తొమ్మిదో రోజు కొనసాగిన అంగన్‌వాడీల రిలే దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రాట్యుయటీ చట్టం ప్రకారం రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాల్సిన ప్రభుత్వం అతి తక్కువ రిటైర్మెంట్ ఇచ్చి ఇంటికి పంపించాలని అనుకోవడం సరైంది కాదన్నారు. మొదటి ప్రాథమిక విద్య అంగన్‌వాడీ కేంద్రంలోని అందుతుందని, వారు కూడా ప్రైమరీ టీచర్లతో సమానం అని అన్నారు. ఈ రిలే దీక్షిల్లో వెంకటమ్మ, పద్మ, సారమ్మ, హేమలత, శ్రీలత, కుమారి, ఎల్లమ్మ, సాయమ్మ, అనసూర్య, రాజమ్మ, పోలమ్మ పాల్గొన్నారు.

## పాల్వంచలో ఎంపీ రామసహాయం విస్తృత పర్యటన

### - పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పాల్వంచ, జూలై 14 - ప్రభాతవార్త:**

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై మొదటిసారి పాల్వంచలో పర్యటనకు వచ్చిన రామసహాయం రఘురాంరెడ్డికి తెలంగాణ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జగన్నాథపురం పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో రజినికుమారి ఎంపీకి పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో



స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు ఎంపీని కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో జ.ఎడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న,. జాలె జానకీరెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, తుమ్మల శివారెడ్డిలు పాల్గొన్నారు.

## సంత నిర్వహణ బాధ్యతలపై నేడు అభిప్రాయ సేకరణ

**కామేపల్లి, జూలై 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణప్రసాద్ పశువుల వారంతపు సంత నిర్వహణ బాధ్యతలపై సోమవారం సంత ఆవరణంలో ఉదయం 8:30గంటలకు గ్రామ సభ నిర్వహించి గ్రామస్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు ఎంపీడీఓ జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ ఆదివారం తెలిపారు.గ్రామ సభకు గ్రామస్తులు హాజరై తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని వారు కోరారు.




## విజయవంతమైన ఉచిత మెగా వైద్యశిబిరం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



పొగుంటేని స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటుబల్‌ట్రస్ట్ (పీఎస్ఆర్) ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం మోరంపల్లిబంజర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగినటువంటి ఉచిత మెగా వైద్యశిభిరంలో దాదాపు 250 మంది రోగులకు వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని మోరంపల్లి బంజర పరిసర ప్రాంత ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ బీమ్‌రెడ్డి బాబురెడ్డి, చావా శివరామకృష్ణ, హాస్పిటల్ సిబ్బంది, మార్కెటింగ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## గూడపాటి శ్రీనివాస్ ఔదార్యం

**-జన్మదినం సందర్భంగా మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం**

చర్ల, ప్రభాతవార్త :



చర్ల పట్టణ కేంద్రంలో మీ కోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారంతపు ప్రతీ ఆదివారం -అన్నదానం కార్యక్రమం 138వ వారంకు చేరుకుంది. ఈ తరుణంలో చర్ల వాసి గూడపాటి శ్రీనివాసరావు తన జన్మదినం సందర్భంగా అన్నదానం చేసిన విరాళంతో చర్లలోని గాంధీ సెంటర్ వద్ద సుమారు 300ల మందికి చికెన్ బిర్యాని భోజనాలు, స్వీట్లు, గుడ్లు, ఫ్రూట్ జ్యూస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. మీ కోసం మేమున్నాం సంస్థ మండలంలోని కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు పలే సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా, ప్రతి ఆదివారం సంతకు వచ్చే ఆదివాసీలకు -అన్నార్తులకు ఆకలి తీర్చే విధంగా అన్నదానం చేస్తుందని, జీవితకాలం పాటు కొనసాగేలా అందరూ సహకరించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా పీరీల సంబరాలు

కురవి,జూలై14,ప్రభాతవార్త

మండలం లోని బంచరాయి తండాలో పీరీల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటు న్నారు. ఆదివారం గ్రామస్థులు, భక్తులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మోహరం పర్వదినాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపొగలు, డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరీలతో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఇందులో లాల్‌సాహెబ్, రణ హుస్సేన్‌లను అమితంగా ఆదరిస్తామన్నారు. చావుడి నుండి పీరీలను బయటకు తీసేటప్పుడు ముందుగా లాల్‌సాహెబ్‌ను కొబ్బరికాయ కొట్టి తీస్తారన్నారు. ఆతర్వాత రణ హుస్సేన్ పీరిలను మేకపోతులు, గొర్రెపొతులను బలిచ్చి పీరీలను ఎత్తుకొని రక్తంలో దూకి చావడి ముందు ఉన్న గుండంలో చుట్టూ దూల ఆటలూడి గ్రామాల్లో తిప్పడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, శ్రీకాంత్, భీముడు, శ్రీను, లాలు, దేవ, అశోక్, ఉదయ్, గణేష్, శేఖర్, వినోద్, సుధాకర్, నరేష్, పూర్ణ, భాస్కర్, సుక్య తదితరులు పాల్గొన్నారు.

# వనవాసీ కళ్యాణ పరిషత్‌కు భూ వితరణ

**-దాతృత్వం చాటుకున్న జవ్వాది కుటుంబం**

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం కేంద్రంలోని వనవాసీ కళ్యాణ పరిషత్‌కు చర్లకు చెందిన జవ్వాది కుటుంబసభ్యులు కోదండ రాంబాబు, సుమతిరామ్ దంపతులు భూ వితరణ అందజేశారు. గత 20 సంవత్సరాలుగా చర్లలో వనవాసీ సంస్థను ఏర్పాటు చేసిన కొమరం భీం విద్యార్థి నిలయం ద్వారా వందల మంది ఆదివాసీ విద్యార్థులను వసతి కల్పించారు. సంస్థ క్రమ శిక్షణతో పాటు దేశంపై ప్రేమాభిమానం కలిగింఇచి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దింది. వృత్తిరీత్యా గుంటూరులో స్థిరపడిన కోదండ రాంబాబు దంపతులు వనవాసీ కళ్యాణ పరిషత్ సేవలకు ముగ్ధుడై తాను పుట్టిన జన్మభూమికి ఎంతో కొంత సేవ చేయాలని తలిచారని, అనుకున్నదే తడువుగా చర్లలోని తన పట్టా భూమిలో రూ.30లక్షల విలువ చేసే 10 సెంట్ల భమ్మిని కోదండ రాంబాబు తల్లిదండ్రులు జవ్వాది నారాయణమూర్తి, జయలక్ష్మిల జ్ఞాపకార్థం సంస్థతకు విరాళంగా అందజేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో భూమికి సంబంధించిన దస్తావేజులను తన సోదరుడు జవ్వాది జయకుమార్ చేతులమీదుగా వనవాసీ దక్షణ క్షేత్ర సంఘటన మంత్రి శివరామకృష్ణ, తెలంగాణా ప్రాంత సంగటనా మంత్రి వేముక ఆంజనేయులు, సహప్రాంత సంఘటనా కార్యదర్శి షహమీర్ శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దానం అందరి దగ్గర ఉంటుందని, సేవా గుణం కొందరిలోనే ఉంటుందన్నారు. సంస్థ సేవలను గుర్తించి వితరణ అందజేయడం సంతోషకరమన్నారు. దాతల ఆశయానికి అనుగుణంగా త్వరలో స్థలంలో పేద మహిళల కొరకు కుట్టుమిషన్ కేంద్రంతో పాటు కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి ఉపాధి కల్పించేలా కృషి చేస్తామన్నారు. అనంతరం బాలికల కొరకు వసతి గృహం నెలకొల్పి బాలికలకు విద్యనందించేలా చొరవచూపుతామన్నారు. అనంతరం జయకుమార్‌తో పాటు స్థల దాతలు కోదండ రాంబాబు, సుమతీ రామ్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రాంత మహిళా కార్యకారిణి పెద్దాడ ఆశలత, జవ్వాది కుటుంబసభ్యులు రవికుమార్, మురళీకృష్ణ, శ్రీకాంత్, పూర్ణిమ, శ్రీనివాస్, వనవాసీ ప్రతినిధులు కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, బంధ స్వరూప, రామ్‌లక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, గొంది శోభన్, ప్రసన్న, కోరం రామారావు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

పాలకుర్తి, జూలై 14 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోలా శ్రీను ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి కుటుంబాన్ని ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ పరామర్శించి 25కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను అందచేశారు. సహకరించిన బండి కిరణ్‌కుమార్ గౌడ్ ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు, ట్రస్టు ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి, కోలా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి పెద్ద అవుతున్న జంగిటి

బచ్చన్నపేట, జూలై 14 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని గంగాపూర్ గ్రామంలో గుండోజు లక్ష్మి మృతిచెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ రూ.5వేలు ఆర్థికసాయాన్ని పార్టీ మండల నాయకులు బందారం క్రాంతికుమార్ ద్వారా కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉమాపతి, నరసింహులు, శ్రీహరి, గాల్‌రెడ్డి, రాములు, సుదర్శన్, సాంబయ్య, మల్లయ్య, సత్తయ్య, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై ఇంత నిర్లక్ష్యమా..?

మరిపెడ,జూలై14,ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి బస్టాండ్ కాంప్లెక్స్‌లోని మరుగుదొడ్ల నిర్మాణం అస్తవ్యస్థంగా ఉంది. మరుగుదొడ్ల పైప్‌లైన్ లీక్ అయి చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు దుర్గందం వెదజల్లుతుందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందన లేదని సీతారాంపురం కాలనీవాసులు వాపోతున్నారు. అదేవిధంగా బస్లాండ్ కాంప్లెక్స్‌లో ఉన్న దుకాణ సముదాయాల వ్యాపారస్థులు మున్సిపాలిటి అధికారులకు, ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో వర్షాలు పడడం వలన దుర్వాసనతో సీజనల్ వ్యాదులు ప్రబలుతాయని భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి లీకేజి అయిన డ్రైనేజి పైప్‌లైన్‌ను మరామత్తులు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

# భూమిని సర్వే చేయించి న్యాయం చేయాలి

**-జాతీయ ఎస్టికమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్‌ను కోరిన శ్రీనునాయక్**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై14,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలో తనకు చెందిన భూమిపై సర్వే చేయించి తనకు న్యాయం చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను బాధితుడు భూక్య శ్రీనునాయక్ కోరారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని శనిగపురం రెవెన్యూ శివారులో గల సర్వే నెంబర్లు 273,274,275,278,279 లలో 1973-74సంవత్సరంలో 38/ఈ టెన్స్ యాక్ట్ ద్వారా తన తాతలకు సంక్రమించిన 72ఎకరాల వారసత్వపు భూమిలో 62.23ఎకరాలు డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్‌రెడ్డి, జన్నపురెడ్డి మంజుల, టిఎఫ్‌వై ప్రాజెక్టు అధినేత తాళ్లకోళ్ల పూర్ణచందర్‌రెడ్డి, సింగం మనోహర్, కర్నావత్ వెంకన్న, కర్నావత్ రాధాబాయి, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు మధుసూదన్, చోడవరపు మోహన్‌రావులతో పాటు మరికొంతమంది తనకు వారసత్వంగా సంక్రమించిన వారసత్వపు భూమిని అక్రమంగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమ పర్మిషన్లు పొంది అక్రమంగా నిర్మాణాలు నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై 12సంవత్సరాల నుండి కలెక్టర్, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం దక్కలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి అట్టి భూములపై పూర్తిగా విచారణ చేపట్టి న్యాయం చేయలని ఆయన కోరారు. స్పందించిన హుస్సేన్‌నాయక్ జిల్లా సర్వే అధికారిని భూక్య శ్రీనుకు సంబందించిన భూములపై సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక సభ్యులు బోడ పృథ్వీరాజ్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, మాజీ ఎంపిపి ఎల్ది మల్లయ్య, జిల్లా నాయకులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేపల అమ్మకాల్లో దగా...
# కేజీకి రూ.50 అదనంగా విక్రయిస్తున్నారు







*లక్ష్మీదేవిపల్లి, జూలై 14 - ప్రభాతవార్త:*
ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కిన్నెరసాని పరిసర ప్రాంతాలు, వాగులు, వంకలు పొంగిపొర్లడంతో కిన్నెరసాని డ్యాం నుంచి చేపలు ఎగువన కొత్తనీరు చేరడంతో చేపలు పైకి ఎక్కడం జరుగుతుంది. ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని నుంచి చేపలు దొరుకుతున్నాయి. ఇదే అదునుగా చూసి మండలంలోని రేగళ్ల క్రాస్‌రోడ్ వద్ద కొంత కాలంగా చేపలను ప్రతీ ఆదివారంతో పాటు అప్పుడప్పుడు కిన్నెరసాని నుంచి తెచ్చిన చేపలంటూ కొనుగోలు దారులకు కుచ్చుటోపీ పెడుతున్నారు. కిన్నెరసానిలో దొరికిన చేపలు తెల్లగా ఉండటం, అలాగే మెరుపు కలర్‌తో ఉంటుంది. కానీ ఈ చేపల వ్యాపారులు కొందరు బయట నుంచి చేపలు తెచ్చి కిన్నెరసాని చేపలే అంటూ కొనుగోలు దారులను మోసం చేయడంతో పాటు కేజీకి అధనంగా రూ.50 పెంచి విక్రయిస్తున్నారు. కిన్నెరసాని నుంచి తెచ్చిన చేపకు రూ.250 కేజీ చొప్పున విక్రయిస్తున్నారు. కిన్నెరసాని చేపను తెలుసుకోలేని వారు బయట దొరుకుతున్న చేపలను కిన్నెరసాని చేపలు లాగనే కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఎక్కడ పడితే అక్కడ చేపలు మార్కెట్ లాగా ఏర్పాటు చేసి జనాల్ని అడ్డంగా దోచుకుంటున్నారని కొనుగోలు దారులు వాపోతున్నారు. ఇటువంటి వాటిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## కనకాచారి మృతికి సంతాపం



*కొత్తగూడెం అర్బన్, జూలై 14 - ప్రభాతవార్త:*
సింగరేణి రిటైర్డ్ కార్మికుడు, ఏఐటీయూసీ నాయకుడు ఆలేటి కనకాచారి ఆదివారం మృతి చెందారు. రామవరం పదో వార్డు నేతాజీ బస్తీలోని ఆయన స్వగృహంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట మునిగడప వెంకటేశ్వర్లు, తమ్మ సత్తి, బాబురావు, కాంపెల్లి దుర్గయ్య, వీరయ్య, మార్తమ్మలు ఉన్నారు.

## ఆసరా పొందిన వృద్దులు సొమ్ము తిరిగి చెల్లించే విధానాన్ని పునరాలోచన చేయాలి

*కొత్తగూడెం టౌన్, జూలై 14 - ప్రభాతవార్త:*



ఆసరా పొందిన వృద్దులు సొమ్ము తిరిగి చెల్లించే విధానాన్ని పునరాలోచన చేయాలని కౌన్సిలర్ మునిగడప పద్మ అన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా 42 మందికి ఇతర పెన్షన్ పొందుతూ 2017 నుంచి ఆసరా పెన్షన్ పొందిన వృద్దులు, వితంతువులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ రూ.2 వేలు వారు వాడుకునన మొత్వాన్ని తిరిగి చెల్లించాలని వృద్దులపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పునాలోచించి ఆ ఉత్తర్వులను రద్దు పర్చాలని కోరారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృద్దాప్య, వితంతు పెన్షన్లు కొంతమంది వృద్దులు, వితంతువులు ఒక పెన్షన్ ఉండి రెండవ ఆసరా పెన్షన్ పొందుతున్నారని, ఇప్పటి వరకు వారు వాడుకున్న రూ.1,72,900 పై చిలుకు సొమ్ము తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ ఉత్తర్వులతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు.

## శాకాంబరీ అలంకారంలో స్వర్ణదుర్గ అమ్మవారు

*కొత్తగూడెం అర్బన్, జూలై 14 - ప్రభాతవార్త:*
పట్టణంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీస్వర్ణదుర్గ అమ్మవారి ఉపాలయంలో ఆదివారం విశేష శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ఈ విశేష అలంకరణ చేశారు. ఈవోదంపతులు, అర్చకులు, సిబ్బంది, వలంటీర్లు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై14 - ప్రభాతవార్త:*
ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించే ప్రజావాణిని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వారి విజ్ఞప్తులు, సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలన్నారు. అధికారులు సకాలంలో కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

## తెలంగాణ కార్నివల్ పోస్టర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం, జూలై 14 - ప్రభాతవార్త:*
సెలబ్రిటీ సొసైటీ, సౌమిక సంహిత్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో జరిగే తెలంగాణ కార్నివల్ పోస్టర్‌ను సింగరేణి రిటైర్డ్ జీఎం అందెల ఆనందరావు, ఆచార్య మద్దెల శివకుమార్‌లు ఆదివారం బూడిదగడ్డలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన త్యాగధనుల చరిత్రలు తెలంగాణ పండుగలకు, తెలంగాణ వంటకాలు, తెలంగాణ ప్రజల జీవనశైలి మొదలైన అంశాలతో సమ్మేళనం, అత్యంత భారీ వ్యయ ప్రయాసలకోర్చి సెలబ్రిటీ సొసైటీ, సౌమిక సంహిత్ ఆర్ట్స్ రథసారధి దర్శకుడు బండి సుభాకర్, తాండూర్ ధన్‌రాజ్ నేతృత్వంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల రాఘవ, అల్లి శంకర్, కలవల రాందాస్, గుప్త, మునీల పాల్గొన్నారు.

## ఎంపీకి ఘన సన్మానం

*రుద్రంపూర్, జూలై 14 - ప్రభాతవార్త:*



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీగా ఎన్నికై తొలిసారిగా జిల్లా పర్యటనకు వచ్చిన ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డికి నాయకులు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ రెన్యువేషన్ పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు ఐఎన్‌టీయూసీ నాయకులు పుష్పగుచ్చాలు అందించి శృాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమలో త్యాగరాజన్, ఎండీ రజాక్, భీముడు, సైమన్, విప్లవరెడ్డి, గౌస్, చిలక రాజయ్య, శనిగరపు కుమార్‌స్వామి, మల్లారపు కొమరయ్య, సీతారాం, కొప్పుల కుమార్, భాను కమల్, సాగుల శంకర్, ఎం.ఏ సవీర్, నరసింహా, బొలే శంకర్, పాషా, సంపత్, రాము, మోహన్, గోపాల్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పాపకొల్లులో బోనమెత్తిన మహిళలు - భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు



*జూలూరుపాడు, జూలై 14 - ప్రభాతవార్త:*
మండలంలోని పాపకొల్లు గ్రామంలో ఆషాడమాస బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఆదివారం గ్రామంలోని మహిళలు అందరూ ప్రతీ ఇంటి నుంచి బోనాలు సమర్పించేందుకు తరలి వచ్చారు. అమ్మవారికి ఎంతో ప్రీతిగా బోనాల పండుగ కార్యక్రమం ఆషాడమాసంలో



నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం10 గంటలకు మహిళలు, భక్తులు, చిన్నాపెద్దా అందారూ బోనాలు ఎత్తుకొని ఆలయ ప్రాంగణానికి చేరుకొని శ్రీశ్రీ కోటమైసమ్మ తల్లి దేవస్థానం నుంచి కోళ్లఫారం సెంటర్ వరకు బోనాలతో ఊరేగింపుగా బయల్దేరారు. తిరిగి ఆలయానికి చేరుకొని బొడ్రాయికి పూజలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మేకలు, కోళ్ల బలిచ్చారు. పొపకొల్లు గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కోటమైసమ్మ తల్లి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల ఎంపికకు రాతపరీక్ష



*కొత్తగూడెం సింగరేణి, జూలై14 - ప్రభాతవార్త:*
సింగరేణిలో జూనియర్ మైనింగ్ ఇంజినీరు ట్రైనీ (జేఎంటీ) టీఅండ్ఎస్ గ్రేడ్–సీ అంతర్గత నియామకాల భర్తీకి రాతపరీక్షను నిర్వహించారు. ఆదివారం కొత్తగూడెంలోని సింగరేణి మహిళా కళాశాలలో నిర్వహించిన రాతపరీక్షను జీఎం సెక్యూరిటీ, పర్సనల్ బీఆర్.దీక్షితులు పరిశీలించారు. పరీక్షా ఫలితాలను ఆదివారం రాత్రి నుంచి సింగరేణి వెబ్‌సైట్, సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న నోటీసు బోర్డులో ఉంచుతామన్నారు. జీఎం (ఐటీ) రామ్‌కుమార్‌రావు, సింగరేణి అధికారులు వేణుగోపాల రావు, వీఎన్‌వీఎస్ఆర్ శాస్త్రీ, పీవీఎస్ శాస్త్రీ, సెక్యూరిటీ అధికారి జాకీర్‌హుస్సేన్, పర్సనల్ మేనేజర్ ప్రకాశరావు, నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, ప్రిన్సిపలన శారదా పర్యవేక్షించినట్లు తెలిపారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

# ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి







### - కొత్తగూడెం రైల్వేస్టేషన్‌ను సందర్శించిన ఎంపీ రఘురాంరెడ్డి

*కొత్తగూడెం, జూలై 14 - ప్రభాతవార్త:* మొదటిసారిగా ఎంపీ హోదాలో కొత్తగూడెం నియోజకవర్గానికి వచ్చిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైల్వే అధికారులు గజమాల వేసి ఘన స్వాగతం పలికారుగీ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను ఆదివారం ఉదయం ఆయన రైల్వే అధికారులతో కలిసి స్టేసన్‌లో జరుగుతున్న పనులు పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలు అధికారులు ఎంపీకి వివరించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రయాణీకులకు ఎటువంటి ఆటంకం కలిగించవద్దని, భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి గతంలో రద్దయినటువంటి పలు రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మాస్టర్ విశ్వనాథ్, రైల్వే అధికారులు రాం భజన్ వీణ, పాషా, రాజారెడ్డి, ఎండీ ఇర్ఫాన్, ఎండీ జావీద్, జేమ్స్ పాల్, ఖాజాబాబా, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, గోపాల్‌రావు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## చండ్రుగొండ ఎస్సైగా గంజి స్వప్న

*చండ్రుగొండ, జూలై 14 - ప్రభాతవార్త:*



చండ్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్సైగా గంజి స్వప్న బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వీఆర్‌లో ఉన్న గంజి స్వప్న చండ్రుగొండకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మాచినేని రవి వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుత ఎస్సై మాచినేని రవి తన బాధ్యతల నుంచి రిలీవ్ అయి ఆమెకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో ప్రతీ ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలన్నారు. శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నూతన చట్టాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్సై



*జూలూరుపాడు, జూలై 14 - ప్రభాతవార్త:* జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బానోత్ రాణా ప్రతాప్ మండల ఆటో డ్రైవర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు కలిగి ఉండాలని, విధిగా యూనీఫాం ధరించాలని, తరచూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ఉంటామని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, ఆటోలు ఎక్కే మహిళలు పట్ల గౌరవంగా మెలగాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి ఆటో డ్రైవర్లు శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన హెచ్ 64 నాయకులు

*పాల్వంచ, జూలై 14 - ప్రభాతవార్త:*



ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని కేటీపీఎస్ గెస్ట్ హౌస్‌లో ఏఐటీయూసీ హెచ్ 64 తరఫున కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఇందులో ప్రధానంగా ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ సమస్యను, కేటీపీఎస్ ఓఅండ్ఎం ప్రదేశంలో కొత్త 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్‌ను నిర్మించాలని కోరారు. ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రావుల మురళి, దుగ్గిరాల సుధాకర్, ఉప్పలయ్య, వీరస్వామి, సుమన్‌లు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రజలకు రుణపడి ఉంటాను

### ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి



*కొత్తగూడెం, జూలై 14 - ప్రభాతవార్త:* కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని, అత్యధిక మెజార్టీని అందించి తన గెలుపునకు కారణమైన వారికి ప్రతీ ఒక్కరికీ పాదాభివందనాలు చేస్తున్నానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. స్థానిక కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్తగూడెం నియోజకవర్గంలో 75 వేల ఓట్ల మెజార్టీని అందించిన నియోజకవర్గ ప్రజలందరికీ పాదాభివందనాలు అన్నారు. ఖమ్మం జిల్లా చరిత్రలోనే అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించినందుకు ధన్యవాదాలు. శక్తివంచన లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, గోపాలరావు, కోనేరు సత్యనారాయణ, జేవీఎస్ చౌదరి, మేరెడ్డి జనార్థన్‌రెడ్డి, చీకటి కారీనతక్, పాల సత్యనారాయణ, రెడ్డి, బాల ప్రసాద్, సుందర్‌లాల్ కోరి, ఆకునూరి, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, మసూద్, రావి రాంబాబు, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్, పీతాంబరం, సోమిరెడ్డి, విప్లవరెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ

### - వివరాలు వెల్లడించిన ఎన్నికల నిర్వహణాధికారి కపిల్ దామోదర్

*కొత్తగూడెం అర్బన్, జూలై 14 - ప్రభాతవార్త:*



ఏఐసీసీ అగ్ర నాయకఉలు పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆలోచనల ప్రతిరూపం కాంగ్రెస్‌ప ఆర్టీ అనుబంధ విద్యార్థి యువజన విభాగాలని వాటిని ప్రజాస్వామ్య ఎన్నికలపద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని యువజన కాంగ్రెస్ జోనల్ రిటర్నింగ్ అధికారి కపిల్ దామోదర్ అన్నారు. కొత్తగూడెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పాటు తర్వాత యువజన కాంగ్రెస్ నాయకులను 3వ సారి ఎన్నుకునే ప్రక్రియ మొదలైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2015, 2020, ఇప్పుడు 2024లో మూడవసారి రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లా కమిటీలకు, 119 అసెంబ్లీ నియోజకవరనగ కమిటీలకు, 600 మండల కమిటీలకు, 140 పట్టణ కమిటీలకు యువజన కాంగ్రెస్ నాయకులను ఎన్నికల ద్వారా ఎంపిక చేసే విధానానికి యువజన కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. ఈ సమావేశంలో వెంకట్ గురిజాల, గడ్డం రాజశేఖర్, ముక్తేవి గిరీష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



*పాల్వంచ రూరల్, జూలై 14 - ప్రభాతవార్త:* పాల్వంచ మండలంలోని జగన్నాతపురంలో ఉన్న శ్రీకనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం చేయించారు. ఆలయ అధికారులు శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి .ముత్తయ్య, కొండం వెంకన్న, మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, చింతా నాగరాజు, సంకా వెంకటరామారావు, కిలారు నాగమల్లేశ్వరరావు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, గంధం వెంగళరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనీత, కాంగ్రెస్ నాయకులు నందా నాయక్, తుమ్మల శివారెడ్డి, కొండం పుల్లయ్య, వై.వెంకటేశ్వర్లు, దొప్పలపూడి సురేష్, బాదర్ల జోషి, గంధం నరసింహారావు, కందుకూరి రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచకు ఎన్నికలు జరపాలి- రమేష్‌రాథోడ్



*పాల్వంచ, జూలై 14 - ప్రభాతవార్త:* కేంద్ర గిరిజన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు గ్రీన్ ఎర్త్ సొసైటీ అద్యక్షుడు రమేష్‌రాథోడ్ విన్నవించారు. పాల్వంచ పర్యటనలో భాగంగా ఒక ఫంక్షన్ హాల్‌లో జాటోత్ హుస్సేన్ నాయక్ ఆత్మీయ అభిందన సభలో డాక్టర్ వీరు నాయక్, రమేష్ రాథోడ్, బాలకృష్ణ, సురేష్, తేజావత్ మోహన్‌లు సన్మానించారు. మణుగూరు, మందమర్రి, పాల్వంచ, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలు, మున్సిపాలిటీలుగా మార్పు చేసి ఎలాంటి కోర్టు గొడవ లేకపోయినా రాజ్యాంగ పరమైన పాలన లేకుండా ఉన్నందున, ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ వివాదం తేల్చి ఎన్నికలు జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు చేపట్టాలని రమేష్ రాథోడ్ కోరారు. సింగరేణి, కేటీపీఎస్‌లో సమత జడ్జిమెంట్ సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులపై దృష్టి సారించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు కోత మరింత నష్టం...

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ -రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలి.... జూలకంటి

### గడువు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి... బొంతు

చింతకాని,జూలై 14, (ప్రభాతవార్త) : వ్యవసాయంలో సరైన ఆదాయం లేక సాగు నుంచి వైదొలుగుతున్న నేపథ్యంలో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అరకొర సహాయంలో కోత విధిస్తే మరింత నష్టం జరిగిందని, రాష్ట్రంలో సాగులో 40శాతంగా ఉన్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఏలాంటి మద్దతు లభించడం లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. ఆదివారం చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాగర్ మాట్లాడుతూ... రైతులకు గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా మార్కెట్‌లో లభించడం లేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు మద్దతు ధరలు



నిర్ణయం చేసి పార్లమెంట్ చట్టం చేసి గ్యారంటీ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... గత రబీ సీజన్‌లో వర్షాలు కురవక ప్రాజెక్టుల్లో నీరు లేక సాగు చేయలేదని ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముమ్మరంగా సాగుతున్న సమయంలోనే రైతు భరోసా విడుదల చేసి రైతుల వ్యవసాయ అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో రైతుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులు ప్రత్యేక సమావేశం రైతు సంగాలు రైతు ప్రతినిధులతో నిర్వహించాలని కోరారు. ఖమ్మం జిల్లాలోగత 2సార్లు రుణమాఫీకి



నోచుకోని రైతులకు గడువుతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, శీలం పకరిమ్మ, బిక్కసాని గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు రావుల రాజబాబు, కొల్లేటి ఉపేందర్, మల్లెంపాటి రామారావు, బిగి రమేష్, తుళ్ళూరు నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, మల్లెల సన్మదరావు, శీలం సత్యనారాయణరెడ్డి, కళ్యాణం కృష్ణయ్య, చెరకుమల్లి కుటుంబరావు, కూసుమూడి మధు, సంక్రాంతి నర్సయ్య , తోటకూర వెంకటనర్సయ్య, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బూర్జువా, కమ్యూనిస్టు రాజకీయాలపై

# ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావాలి






మధిరరూరల్, జూలై 14, (ప్రభాతవార్త): బూర్జువా, కమ్యూనిస్టు రాజకీయాలపై ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు పేర్కొన్నారు. మండల పరిధిలో దెందుకూరులోని శ్రీరస్తు పంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు ఆపార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజకీయ శిక్షణ తరగతులనుద్దేశించి పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి వరకు సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందన్నారు. ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై అవగాహన కల్పించేందుకే ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల వలన దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ప్రస్తుతం, వర్తమాన రాజకీయాలపై అవగాహన లేకుండా కమ్యూనిస్టు రాజకీయాలు చేయలేమన్నారు. రాజకీయ సిద్ధాంతం లేకుండా కమ్యూనిస్టులు ముందుకు పోలేరన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆ పరిణామాలపై కమ్యూనిస్టు కార్యకర్తలు పూర్తి అవగాహన కలిగి ఉండకపోతే కమ్యూనిస్టుగా మనకు నష్టం జరుగుతుందన్నారు. ఈ రెండు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఒక ప్రధానమైన శక్తిగా ఎదిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా ఎనిమిది పార్లమెంట్ స్థానాలను గెలిచిందన్నారు. బీజేపీ గెలుపు కమ్యూనిస్టు రాజకీయాలకు ప్రమాదకరమన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ మతోన్మాద విధానాలతో ముందుకు సాగుతుందని, ఇది దేశ ప్రయోజనాలకు ప్రమాదకరమన్నారు. ఈ ప్రమాదం గురించి ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావాల్సిన అవసరం కమ్యూనిస్టులపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, యనమదల విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు సుబ్బారావు, బండారు రమేష్, శీలం నర్సింహారావు, మందా సైదులు, మండవ ఫణీంద్రకుమారి, అనుమోలు భాస్కర్‌రావు, పానినేని రాంనర్సయ్య పాల్గొన్నారు.

### సత్తుపల్లిలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం

రుద్రంపూర్, జూలై 14 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత సమక్షంలో ఏరియా జీఎం శాలెంరాజు ఆదేశాల మేరకు రెండు ప్రత్యేక వైద్య సభ్యుల బృందాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంబేద్కర్ నగర్, కిష్టారం, ఎన్టీఆర్ కాలనీలో ఉదయం ఈ వైద్య శిబిరాలు



జరిగాయి. అదే విధంగా చెరుకుపల్లి, రేజర్ల గ్రామాల్లో సాయంత్రం నిర్వహించారు. మొత్తం 239 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎస్ఓటు



జీఎం కోటిరెడినడ, ఏసీఎంఓ విక్టర్ వందనం, డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

### జ్వలించే కాగడాలు భగత్‌సింగ్, చేగువేరాలు



మధిరరూరల్, జూలై 14, (ప్రభాతవార్త): మరణించి వందసంవత్సరాలు కావొస్తున్నా భగత్‌సింగ్, చేగువేరాల జీవితాలు ప్రతిక్షణం స్పూర్తిదాయకంగా ఉన్నాయని పీవైఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రవి పేర్కొన్నారు. మధిరలోని ఓ కల్యాణమండపంలో ఆదివారం రెండోరోజు జరిగిన పీవైఎల్ రాష్ట్రాయి



రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ అతి చిన్నవయస్సులోనే వారు సమాజం వైపు తమ ఆలోచనలు మళ్లించారని, సమాజం కోసం, వ్యవస్థలో మార్పు కోసం ప్రాణాలను ఫణంగా పెట్టడానికి ఒక్కక్షణం కూడా ఆలోచించలేదన్నారు. నేటి యువతకు సామాజిక స్పృహను దూరం చేయడానికి అనేక విష సంస్కృతులు, మత్తు మాదక ద్రవ్యాల అలవాట్లను పెంచి పోస్తున్నారని వీటిని ఎదిరించడంలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. జర్నలిస్టు రాయల నాగవర్ధన్ మాట్లాడుతూ సోషల్ మీడియా రెండంచెలా పదును కలిగి ఉందని, మనిషి రోజువారీ విషయాలు మొదలుకొని విస్తృత విజ్ఞాన శోధనకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ముందున్న విషయాలను, వాస్తవాల ఆధారంగా సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవోఎల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవీ.ప్రదీప్, వి.అజయ్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఎం.రవికుమార్, సహాయ కార్యదర్శులు ఎన్‌వి.రాకేష్, ఈశ్వర్, నాయకులు వాసం బుచ్చిరాజు, భరత్, ప్రేమ్‌సింగ్, మందా సురేష్, కుర్సా రామకృష్ణ, బీఎస్.కృష్ణ, గణేష్, రంగయ్య, మోహన్, సుందర్ పాల్గొన్నారు.

### ముదిరాజ్‌లకు అభయహస్తం హామీలు అమలుపరచాలి

జనగామ కలెక్టరేట్, జూలై 14 (ప్రభాతవార్త : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు అభయహస్తం హామీలు అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15నుంచి 20వ తేదీ వరకు మండల రెవెన్యూ అధికారుల ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు అందించాలి అనే కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు విడుదల చేశారు. ఈసందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నరపధాన కార్యదర్శి కట్ల సదానందం, జిల్లా నాయకులు డాక్టర్ కల్నల్ భిక్షపతి పాల్గొని ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలని, ఈ జీవోను వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా ముదిరాజ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి వెయికోట్ల నిధులు మంజూరు చేయాలని, చెరువులు కుంటలపై ముదిరాజ్‌లకు హక్కులు కల్పించి చట్టం చేయాలని, మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలు 75శాతం సబ్సిడీతో మంజూరు చేయుటకు వెయికోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా పరీక్ష రాయండి

**జయప్రదమైన ఆర్టీసీ జూనియర్ అసిస్టెంట్ పరీక్ష అవగాహన సదస్సు**

**గ్రూప్ వన్ అధికారి, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు తూములూరి**

కార్పొరేషన్, జులై 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో జూనియర్ అసిస్టెంట్ (క్లర్క్) ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలో పాల్గొనే ఆర్టీసీ ఉద్యోగులు విజేతలు కావాలని రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్ వన్ అధికారి స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర నాయకులు తూములూరి వెంకటేశ్వరరావు ఉద్బోదించారు. ఆదివారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి సమావేశ మందిరంలో తెలంగాణ ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ పోటీ పరీక్షల అవగాహన సదస్సులో తూములూరి వెంకటేశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బాణాల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో తూములూరి ప్రసంగిస్తూ పరీక్ష రాయబోయే అభ్యర్దులకు పలు విలువైన సూచనలు చేశారు. పరీక్ష పేపర్ ఎలా ఉంటుంది, ఏఏ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు, ఎలా రాయాలి, డ్యూటీ చేస్తూనే ఎలా సమయం కేటాయించి చదువుకోవాలి,పరీక్షలకు సంబంధించిన మూడు రకాల పుస్తకాల గురించి ఆయన విపులంగా వివరించారు. ఎంపిక చేసుకున్న పుస్తకాలు చదివితే సరిపోతుందని క్లుప్తంగా వివరించి, మనోధైర్యాన్ని కల్పించారు. పరీక్ష, పరీక్షార్దులు ఎవరూ అధైర్యపడవద్దని మనోధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు.అనేక మంది సందేహాలకు ఆయన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు. ఆర్టీసీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత చదువులు చదివి రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా వెళ్లిన తూములూరి విజేతగా నిలిచారని అనడంలో అతిశయోక్తి లేదు. పోటీ పరీక్షలు రాసేవారికి రోల్‌మోడల్‌గా నిలిచిన తూములూరి వెంకటేశ్వరరావు ఆర్టీసీలో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కోసం పరీక్షలు



రాసేవారికి చక్కటి అవగాహన కల్పించడం అభినందనీయ అంటూ హర్షం వ్యక్తం చేస్తూ స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటి, అవగాహన శిభిరంలో పాల్గొన్న ఉద్యోగుల అందరి తరపున ఘనంగా కరతాలతో దన్యవాదాలు తెలియజేశారు. జయప్రదంగా ముగిసిన ఈ సదస్సులో రీజియన్ పరిధిలోని ఏడు డిపోల నుంచి అధిక సంఖ్యలో జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు రాసే ఉద్యోగులు హాజరైనారు. క్లాస్ విన్న ఉద్యోగులు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ మేము ధైర్యంగా జూనియర్ అసిస్టెంట్ పరీక్ష రాయగలం అనే ఆత్మస్తైర్యం కల్పించిన ప్రధాన వక్త టీవీరావుకు, ఈ కార్యక్రమం నిర్వహించిన స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వానికి అందరూ ధన్యవాదాలు తెలియజేశారు.



# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

**గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా మేం రోగులను ఆదుకుంటున్నాం**

**ఎల్‌ఓసిల ద్వారా 120మందికి పైగా రూ.కోటి వరకు అందజేత**

**తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**క్యాంప్ కార్యాలయంలో 132మందికి రూ.32.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

ఖమ్మం రూరల్,జులై 14, ప్రభాతవార్త: పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డితో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేట్,కార్పొరేట్ ఆసుపత్రిల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాలకు చెందిన 120మందికి పైగా అనారోగ్య బాధితులకు ఎల్‌వోసిల ద్వారా రూ.కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపిపి శ్రీనివాస్,మాజీ ఎంపిపిలు జుకూరి గోపాలరావు, కొప్పుల ఆశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకటరెడ్డి, మాదాసు ఉపేందర్, హాఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగరెడ్డి, భీష్మాచారి, పెండ్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నులపండుగగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# మరణించిన క్లాస్‌మెట్ కుటుంబానికి స్నేహితుల చేయూత

**50వేలు సహాయం అందించి అండగా నిలిచిన స్నేహితులు**

ఖమ్మం, జులై 14, ప్రభాతవార్త: అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఆటలు, పాటలు,చదువులోనూ కలిసి జీవించిన ఈ స్నేహితులు సంతోషములోనూ, ఆపదలోనూ కలిసి రావడం గర్వకారణం, ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా సంతోషంలో కలవడం, ఆపదలో ఉన్న స్నేహితున్ని ఆదుకోవడం వీరి ప్రత్యేకత. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన 10వ తరగతి క్లాస్‌మెంట్ దారా రమేష్ జులై 3న చనిపోవడం వారిని కలిచివేసింది. 10వ తరగతి పూర్తి చేసి 24 సంవత్సరాలు అవుతున్నా వారి స్నేహం మాత్రం అలానే ఉంది. స్వేరోస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల బాలరాజు ఆధ్వర్యంలో క్లాస్‌మెట్స్ సహకారంతో 50వేలు సేకరించి దశ దిన కర్మ రోజు జులై 13న దారా రమేష్ భార్య పిల్లలకు



అందజేసి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. బంధువుల కంటే ఎక్కువ సహకారం అందించిన దారా రమేష్ 10వ తరగతి స్నేహితులను జక్కేపల్లి గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుడితేటి రాము (హెడ్ కానిస్టేబుల్), తోళ్ల సూరిబాబు (కానిస్టేబుల్), వడిత్యా నాగేశ్వరరావు(అగ్రికల్చర్ ఏవో), కామళ్ల బాబురావు (జర్నలిస్ట్), దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు తడికమల్ల అర్జున్‌రావు, దంతాలపల్లి సర్పంచ్ రవీందర్, జెట్టి రామకృష్ణ, శ్యామ్, రమేష్, ఉపేందర్,నీలమ్రి వెంకన్న పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్ళు భద్రాద్రి జిల్లాకు కూడా అందించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర మొదలైన సీతా రామ ప్రాజెక్టు నీళ్ల భద్రాద్రి జిల్లాకు ఏ మండ లానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడం సరికాదని, భద్రాద్రి జిల్లాకు కేటాయించాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ము గూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులైన భట్టి విక్ర మార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను ఆదివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన ఓ సమావేశంలో



ఆయన మాట్లాడుతూ .. ప్రాజెక్టు విషయంలో పాత డిజైన్‌లను మార్చి కొత్త డిజైన్ తీసుకువచ్చి భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, కావున మంత్రులు స్పందించి భద్రాద్రి జిల్లాకు అందిస్తే ఉన్న భూములు సస్య శ్యామలం అవుతాయని అన్నారు. అదేవిధంగా టేకులపల్లిలో రోళ్ళపాడు రిజర్వాయర్ కడితే ఈ జిల్లాతో పాటు పక్క జిల్లాలకు కూడా ఉపయోగం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బుద్దలు, సమ్మక్క, మడకం సమ్మక్క, మడకం సీత, శ్రీశైలం, లక్ష్మీదేవి, అజయ్‌రాజు, రమేష్, కనక పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌కు యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



15వ తేదీ సోమవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని పీవో సూచించారు. ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ ప్రారంభమవుతుందని పీవో పేర్కొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా బిసి గురుకులాలు

**ఫుడ్ మెనూ సక్రమంగా అమలు చేయాలి**

**అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**పిడిఎస్‌యు కమిటి ఆధ్వర్యంలో బిసి ఆర్‌సిఓకి వినతి**

ఖమ్మం విద్యావిభాగం, జులై 14, ప్రభాతవార్త:

ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురుకులాన్ని సందర్శించడంతో పాటు విద్యార్థులతో సంభాషణ చేయడం ద్వారా అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గురుకులాల్లో కనీస సౌకర్యాలు లేవు అని విద్యార్థులకు చికెన్,మటన్ మెను కూడా సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడం లేదని వారు అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా అద్యక్షులు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో ఉన్న బిసి గురుకులాలో విద్యార్థులకు అనేక సమస్యలు



ఎదుర్కొంటున్న పరిస్థితి కనిపిస్తుందని దానికి నిదర్శనమే 800మంది విద్యార్థులకు కేవం నాలుగు బాత్రూమ్స్ మాత్రమే ఉండటంతో పాటు విద్యార్థులు పగిలిన గచ్చుపై నిద్రించడంతో పాటు తరగతులు కూడా ఉపయోగిస్తున్న దౌర్భాగ్య పరిస్థితి నేడు ఖమ్మంజిల్లా గురుకులాల్లో కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ మెనూ ప్రకారం ప్రతి నెలలో చికెన్ 4సార్లు, మటన్ 2సార్లు పెట్టాలి కానీ ఈ గురుకులాల్లో కనీస నెలలో ఒకసారి మాత్రమే మటన్, చికెన్ పెడుతున్నారని మెనూ ఏంటో నాకు తెలియదని గురుకుల టీచర్స్ చెప్తున్న పరిస్థితి నేడు ఈ గురుకుల ప్రిన్సిపల్ వ్యవస్థలో కనిపిస్తుందని వారు మండి పడ్డారు. నేడు రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసీ మైనార్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లన్నింటికి సొంతభవనాలులేవని, ఉన్న సొంత భవనాలు శిధిలావస్థకు చేరకున్నాయన్నారు. క్లాస్ రూంలో సైతం నీరు చేరుతోందని, చాలా హాస్టల్లో టాయిలెట్ల సౌకర్యం నామమాత్రంగానే ఉన్నాయన్నారు. దీన్నివెంటనే నియంత్రించకపోతే కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం పొంచి ఉందని గురుకులాల్లో నాణ్యమైన బోజనం కలగానే ఉంటోందన్నారు. ప్రభుత్వం వెంటనే సంక్షేమ హాస్టళ్ల గురుకులాలపై దృష్టి సారించి సొంత భవనాలను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు పృథ్వి, శ్రీను, స్టాలిన్, విద్యార్థుల తల్లిదండ్రులు భారతమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 16న రాయల నాగేశ్వరరావుకు ఆత్మీయ సన్మానం

**డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఖమ్మం ఎంపీ రాక**

**శ్రీమం రాక్స్ కుటుంబ బంధుమిత్రుల ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు**

ఖమ్మం, జులై 14,ప్రభాతవార్త:

రాష్ట్ర గిడ్డంగు సంస్థల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావును ఈ నెల 16న ఘనంగా సన్మానం చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు పుసులూరి నరేంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంనగరంలోని రామాలయం టెంపుల్ వద్ద ఉన్న వివిసి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 16 మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఈ వేడుకను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావుకు చేసే సన్మాన కార్యక్రమానికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా శ్రీమంతరాక్స్ కుటుంబ బందుమిత్రులు విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

రఘునాధపాలెం, జులై 14, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యవసాయ, సహ కార, మా ర్కెటింగ్, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కులను ఆదివారం మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ సమక్షంలో అందజేశారు. రఘునాధపాలెం మండలం కోయచలక గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ కారణాలరీత్యా అనారోగ్యాల భారీన పడిన వారికి చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అమరం రాముకు 60వేలు, గొర్రె రాధకు 24వేలు, అమర విజయకు 19వేలు, బి.నాగలక్ష్మికు రూ.17వేలు, టి.కృష్ణయ్యకు రూ.15వేలు, కె.సత్యంకు రూ.7500 చొప్పున మంజూరైన వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు, గ్రామ ప్రముఖులు మాదంశెట్టి హన్మంతరావు, తోట పుల్లయ్య, మాదంశెట్టి సీతారాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలన తీరుపై సమగ్ర సర్వేకు కార్యచరణ

**విలేకర్ల సమావేశంలో చైర్మన్ నామ కార్తిక్**

క్రైం ఖమ్మం, జులై 14, ప్రభాతవార్త:

ద రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ హబ్ ఇండియా సహకారంతో రాబోయే రోజుల్లో పాలన తీరుపై సమగ్ర కార్యచరణ రూపొందిస్తున్నామని ఆర్డిఐవో సంస్థాపకుడు ఖమ్మం ప్రధాన ఆర్థిక అధికారి, సంస్థ చైర్మన్ నామ కార్తిక్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణ విధి దీపాలు, శానిటేషన్, ప్రభుత్వ పథకాలు, రహదారులు వైద్యసేవలు తదితర అంశాలపై సర్వేకోసం రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ కార్తిక్ స్థానికపాలనలో సాధికారిత కల్పించడం యొక్క ఈ సర్వేను దృష్టిలో పెట్టుకొని నగరంలోని ఒక్కొక్క డివిజన్ ఎంచుకొని దశలవారిగా పాలనపై అంతర్ సహకారంతో ముందుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.పారిశుద్ధ్యం ట్రాఫిక్ త్రాగునీరు సరఫరా వంటి వాటి మీదనే



సర్వేనిర్వహిస్తున్నామని నగరంలోని 60 డివిజన్లలో కార్పొరేట్ల సహకారంతో ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడానికి ఆర్డిఐవో సంస్థ దోహదపడుతుందన్నారు. రాబోవు ఆసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సమగ్ర సర్వే ఓ కొలిక్కితీసుకువచ్చి ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మౌళిక సదుపాయాలు చేయదగిన,చేయకూడని అంశాలపై దినచర్యగా వీటిపై దృష్టి కేంద్రికరించినట్లు స్పష్టం చేశారు. ఈ సమగ్ర సర్వేకు ప్రజల సహకారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు యశ్వంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను అందజేసిన మేయర్

కార్పొరేషన్, జులై 14, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద చెక్కులు జారీ అయ్యాయి. మంజూరైన చెక్కులను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల వివిధ డివిజన్ల లబ్దిదారులకు మంత్రి క్యాంపు కార్యాలయంలో మేయర్ పునుకొల్లు నీరజ చెక్కులను అదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్, డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వైద్యనిరతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



చర్ల మండలం ఆలూబాక గ్రామస్తులు సీ.హెచ్.కుమారి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స కొరకు నిఖిత ఆసుపత్రిలో చేరగా .. స్కానింగ్ తీసి 8 కేజీల కణితి గడ్డ ఉందని వైద్యులు గుర్తించారు. వెంటనే ఆపరేషణ్ చేసి తీయాలని లేదంటే ప్రాణానికి ప్రమాదం ఉందని తెలిపారు. నిఖిత ఆసుపత్రిలోని వైద్యులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, హస్పిటల్ బృందం సుమారు 2 గంటల పాటు శ్రమించి ఆపరేషన్ చేసి కడుపులోని కణితిని బయటకు తీశారు. చికిత్స అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని తెలియజేశారు. పేషెంట్ కుటుంబసభ్యులు ఆమెను ప్రాణాలతో కాపాడి ఆపరేషన్ చేసి కణితి గడ్డను బయటకు తీసినందున ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధులకు వస్త్రాలు వితరణ

ఖమ్మం రూరల్, జులై 14, ప్రభాతవార్త:

మానవసేవయే మాధవ సేవగా భావించి నిరుపేదలకు సేవ చేయటం సంతృప్తినిస్తుందని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో ఆదివారం 100 మంది వృద్దులకు దోమ తెరలను, దుప్పట్లను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు అంబటి ఈశ్వర్, దయాకర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రానున్న వారం రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో దుప్పట్లను, దోమ తెరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయటం తమకు తమ కుటుంబ సభ్యులకు



ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు. గ్రామంలో పేదలకు సేవ చేయటంలో ఎప్పుడు ముందుటం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, గ్రామ నాయకులు సప్పిడి ప్రభాకర్, సలవాది రాజేష్, అబ్బురి సుదీర్, కె.సాయి, త్రినాథ్, అంబటి ఉపేందర్, నాగేశ్వర్‌రావు, పోతుల ప్రసాద్, చాంద్‌పాషా, ఠాగూర్, సిరిపురపు గోపి, గోడ్డుగొర్ల గురవయ్య, కామ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబాకి అన్నాభిషేకం

**నవనారసింహ సహిత నవగ్రహ హోమం**

ఖమ్మం కల్చరల్,జులై 14, ప్రభాతవార్త:



గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా నగరంలోని గాంధీచౌక్ శ్రీవర ప్రదాత షిర్డీసాయి మందిరంలో ఆదివారం శ్రీ సాయినాథునికి అన్నాభిషేకం నిర్వ హించారు. అనంతరం నవనారసింహ సహిత నవగ్రహ హోమం పిల్లలమర్రి వెంకట్‌చే సాయిబాబా వారి పాదుకపూజ సాయిహారతులు, నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు, సాయినాధుని, భక్తులు సభ్యులు పాల్గొన్నారు.




## గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

అశ్వాపురం,జులై14,ప్రభాతవార్త.



గీత కార్మికులను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు అండెం గంగరాజు కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతప్రభుత్వం కులవృత్తిదారులకు సాయమందించినట్లు గీత కార్మికుల ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి కేటాయించి అందులో తాటి ఈత ఖర్జూర చెట్లు పెంచుకునేందుకు బడ్జెట్ కేటాయించాలని, ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మృతిచెందిన గీత కార్మికుడికి 10లక్షల పరిహారం అందజేయాలని జిల్లాకు ఒక నీరా కేఫ్ కేటాయిం చాలని కోరారు. గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేయాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,జులై14,ప్రభాతవార్త.



మండలంలోని మల్లెలమడుగులో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను ఆదివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు .రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించిన దాసరి రవికృష్ణ కుటుంబసభ్యులను, ఇటీవల మృతిచెందిన పల్లంటి లక్ష్మి కుటుంబసభ్యులను ,పాకిళ్ళ వరప్రసాద్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేవవరెడ్డి ఒరుగంటి రమేష్ బేతం బాబు ఆవుల రవి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్



మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ హైదరాబాద్ తెలంగాణ ప్రజా భవన్‌లో కలినట్లు ఆదివారం తెలిపారు. రాష్ట్ర అటవీ హక్కుల శాఖ కార్పోరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**9 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :



ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2లక్షల 50వేలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, బల్లెం సురేష్, కూచిపూడి బాబు, సాంబ, రహీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా 225 మందికి మందులు అందజేశారు. అనంతరం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ సురేష్, డాక్టర్ వెంకటరమ ణయ్య, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, వైద్య సిబ్బంది రూప, నందిని, రవి, మారేశ్వర్‌రావు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బదిలీపై వెళ్తున్న పవన్‌కు ఆత్మీయ సత్కారం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :

మణుగూరు మండలం పీవీ కాలనీ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్‌గా పని చేసిన యేర్పుల పవన్‌కుమార్ మేనేజర్ క్రెడిట్ మానిటరింగ్‌గా పదోన్నతి పొంది బదిలీపై కొత్తగూడెం జిల్లా పాల్వంచకు వెళ్తున్న సందర్భంగా శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఎంసీ క్వార్టర్స్ ఆవరణలో పవన్‌కుమార్‌కు ఆత్మీయ సత్కార సభను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, ఏరియా జీఎం పీఏ ఆర్.రాంబాబు, పీవీ కాలనీ బ్రాంచి మేనేజర్ వసంత్, వేర్పుల రవికుమార్, పప్పుల జాన్, న్యాయవాది గొడిశాల వెంకటరత్నం, వేర్పుల నరేష్, వేర్పుల సురేష్, ముల్కి నరేష్, బూర్గుల శేఖర్, బి.సతీష్, బి.సురేష్, పెరుమాండ్ల కృష్ణ, కిరణ్, దాసరి యేసురత్నం, రఘు, కిరణ్, బి.స్వరూపరాణి, కల్పన, అనకపల్లి సత్యనారాయణ, ఆంజనేయులు, ఎండీ నేమత్, గట్టయ్య, గురుమూర్తి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ బదిలీలు నిలిపివేయాలి

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని కొండాపురం భూగర్భగనిలో సర్ఫేజ్ మజ్దూర్‌లుగా పని చేస్తున్న కొంత మంది కార్మికులను యాజమాన్యం ఇష్టారీతిన బలవంతంగా బదిలీ చేసిందని ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2023 జులైలో కేపీయూజీ మైన్‌లో పని చేస్తున్న 161 మంది అండర్ గ్రౌండ్ మజ్దూర్‌లకు సర్ఫేజ్ జనరల్ మజ్దూర్‌లుగా యాజమాన్యం పదోన్నతులు కల్పించిందన్నారు. అందులో 11 మంది అండర్ గ్రౌండ్ కార్మికులకు కేపీయూజీ పేరిట సర్ఫేజ్ పదోన్నలు ఇవ్వడం జరిగిందన్నారు. అందరూ ఇచ్చిన పోస్టింగ్ ఆర్డర్ ప్రకారం మైన్‌లో విధులు నిర్వహిస్తున్నారని, తర్వాత అర్ధంతరంగా ఇందులో కొంత మందిని పీకే ఓసీ-2కి బదిలీ చేశామన్నారు. ఇదంతా కక్షపూరితంగా కావాలనే చేస్తున్నరని ఆయన ఆరోపించారు. సీనియార్టీ ప్రకారమే పంపాలన్న నిబంధన ఉన్నప్పటికీ కొంత మంది కార్మికులను ఎంపిక చేసి పంపినట్లు ఆయన తెలిపారు.

## ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 14 :



మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం జాతీయ ఉపాధి హామీ పథకం పనుల తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామ పనులు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను కోరారు. తొలుత గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఆర్థిక సంవత్సరం మార్చి వరకు జరిగిన పనులకు సంబంధించిన గ్రామ సభ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ వీరస్వామి, అబ్జర్వెజర్ సక్రు, సెక్రటరీ సంధ్యరాణి, రాజు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ నాయకుల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రాయపర్తి, జూలై 14 ప్రభాతవార్త :

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద ముదిరాజులు వారి చిరకాల వాంఛ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని డిమాండ్‌తో ప్రభుత్వానికి ముదిరాజ్ మహాసభ తరుపున పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ ఈసందర్భంగా ఈనెల 15నుంచి 20వ తేదీ వరకు ప్రతీ మండలకేంద్రంలో రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సొసైటీ డైరెక్టర్ చెవ్వ కాశీనాథ్ ముదిరాజ్, మండల టీఆర్ఎంఎస్ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మండల మెపా ఉపాధ్యక్షులు షాపురం సాయిలు, మైలారం సొసైటీ అధ్యక్షులు బోయిన కుమార్, జగన్నాథ్‌పల్లి సొసైటి అధ్యక్షులు నారబోయిన యాకయ్య, బురహాన్‌పల్లి సొసైటీ అధ్యక్షులు జంగిలి నరేష్, గన్నారం సొసైటీ అధ్యక్షులు గూడెల్లి వెంకటయ్య, కుక్కల రాములు, రామ్మూర్తి, గొడుగు యాకయ్య, ముద్రబోయిన భిక్షపతి, బోయిని కొమురయ్యతోపాటు మండలానికి చెందిన ముదిరాజ్‌సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సోమవారం నాటి గ్రీవెన్స్ రద్దు

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటణలో తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల సోమవారం రోజున రైతు భరోసా కార్యక్రమం ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. అటు వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పట్టణంలో యథేచ్ఛగా గుట్కా అమ్మకాలు

-పోలీసులకు చిక్కకుండా గుట్కాడాన్‌ల సరఫరా-పట్టపగలే దుఖాణాలకు సరఫరా చేస్తున్న డాన్‌లు-పోలీసులకు చిక్కుతున్న చిరువ్యాపారులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రభుత్వ నిషేధిత గుట్కాను గుట్కాడాన్‌లు యథేచ్ఛగా పక్కా చాకచక్యంతో సరఫరా చేస్తున్నారు. తమకున్న పాత పరిచయాలతో గుట్కాను సరఫరా చేసే ముఠాలను వ్యాపార రంగంలోకి దింపి పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు గుట్కాను చేరవేస్తున్నారు. పోలీసులకు ఏ మాత్రం అంతుబట్టకుండా తమ వ్యాపారాన్ని మూడు గుట్కాలు-ఆరు పొగాకు ప్యాకెట్లుగా ఎంచక్కా కొనసాగిస్తున్నారు. వాస్తవానికి గతంలోనూ ప్రభుత్వం గుట్కాను నిషేధించినప్పటికీ ఇదే తరహాలో గుట్కా దందాను గుట్కామాఫియా తన వ్యాపారాన్ని కొనసాగించిందనేది పట్టణవాసులకు తెలిసిందే. అయితే నూతనంగా ఇల్లెందు సిఐగా బాధ్యతలు చేపట్టిన బత్తుల సత్యనారాయణ పట్టణంలో శాంతి భద్రతలను చేపట్టిన నాటి నుంచి పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి 10గంటల వరకే వ్యాపార సముదాయాలను మూసివేయిస్తూ పట్టణంలో రాత్రి సమయంలో ఎవ్వరూ సంచరించకుండా హుకుం జారీ చేయడంతో గతంలో పోలిస్తే ఇల్లెందు శాంతి భద్రతల విషయంలో నెం.1 అనే విషయాన్ని పట్టణవాసులు సైతం భేష్ అంటున్నారు. కానీ గుట్కా విక్రయాల విషయంలో అసలు డాన్‌లను పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుట్కా విక్రయాల విషయంలో ఇల్లెందు ప్రాంతంలో పది మందికి పైగానే ఈ గుట్కా డాన్‌లు విరివిగా గుట్కాను సరఫరా చేస్తూ రూ.కోట్లు గడిస్తున్నారనే వార్తల్లో అవాస్తవం లేకపోలేదు. ఐతే గతంలో సైతం ఇల్లెందుకు నూతనంగా



వచ్చిన పోలీసు బాస్‌లు సైతం ఇదే తరహాలో కొద్ది రోజులు గుట్కా వ్యాపార విషయంలో తన దైన శైలిలో విస్తృతంగా కాంబింగ్‌లు, దాడులను నిర్వహించిన నేపథ్యంలో అరకొర చిన్న వ్యాపారులను మాత్రం పట్టుకుని అనంతరం కొద్ది రోజుల తర్వాత యథారాజా తథాప్రజా అన్న చందంగా వదిలేశారనే ఆరోపణలు లేకపోలేవు. ప్రస్తుతం సైతం గుట్కాను నియంత్రించడంలో సంబంధిత అధికారులు ప్రభుత్వ నిషేధిత గుట్కా విషయంలో అసలైన డాన్‌లను గుట్కా సరఫరా చేయకుండా సమూలంగా నిర్మూలిస్తారా లేక పట్టుసడలిస్తారే అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వాస్తవానికి గుట్కా వ్యాపారానికి సంబంధించి ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ ప్రాంతాల నుంచి విరివిగా గుట్కాలను తీసుకొచ్చి ఇల్లెందు చుట్టుపక్కల ప్రాంతంలో విక్రయిస్తూ ఉంటారు. గుట్కా సరఫరాలో డాన్‌లు తమదైన శైలిలో ఈ గుట్కాను ఎవ్వరికీ అంతుచిక్కకుండా ఆయా ప్రాంతాల నుంచి గుట్కాను తీసుకొచ్చి ఎవ్వరికీ అనుమానం రాకుండా యథేచ్ఛగా దుఖాణాలలో అందజేయడం గమనార్హం. ఇల్లెందులో ప్రధానంగా పాన్‌షాపులు, హోల్‌సేల్ కిరాణా దుఖాణాలలో ఈ గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఈ హోల్‌సేల్ దుఖాణాల నుంచి పట్టణంలోని గ్రామీణ ప్రాంతాలకు గుట్కాలను సరఫరా చేస్తున్నారనే ఆరోణలు బహిరంగంగానే వినబడుతన్నాయి. గుట్కా డాన్‌లలో కొంత మంది తమ వ్యాపారాలను కొనసాగించేందుకు ముందస్తుగానే కొన్ని ప్రాంతాలను ఎంచుకుని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుట్కాడాన్‌లు సైతం తమ వ్యాపారంను కొనసాగిస్తూ పోలీసులకు చిక్కకుండా పట్టకోండి చూద్దాం అన్న చందంగా వ్యవహరిస్తున్నారనేది తేటతెల్లమవుతుంది. ఐతే పోలీస్ బాస్ మాత్రం గుట్కాను పట్టుకున్న తరుణంలో గుట్కాను సరఫరా చేస్తున్న వారి ఆచూకి తెలుసుకునేందుకు తనదైన శైలిలో విచారణ చేపడుతున్నప్పటికీ అసలు గుట్కాను చేరవేస్తున్న డాన్‌ల వివరాలను మాత్రం చెప్పడం లేదనేది సమాచారం. ఏది ఏమైనా ఇల్లెందు ప్రాంతంలో గుట్కాను నియంత్రించడంలో పూర్తిస్థాయి అడుగులు వేస్తారా లేక అరకొర వ్యాపారులను పట్టుకుని చేతులుదులుపుకుంటారా వేచిచూడాలని పట్టణ ప్రజలు మాట్లాడుకోవడం విశేషం.

**పట్టుబడ్డ రూ.15వేల విలువైన గుట్కా**

ఇల్లెందు పట్టణంలోని మెయిన్‌రోడ్ చర్చిఎదురుగా గల సత్యనారాయణ ఫ్యాన్సీలో శనివారం రాత్రి తనిఖీలు చేయగా నిషేధిత గుట్కా, అంబర్‌ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రటనలో పేర్కొంటూ పట్టుబడ్డ గుట్కా, అంబర్ ప్యాకెట్ల విలువ సుమారు రూ.15వేలు ఉంటుందని యజమాని భరత్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇల్లెందు ప్రాంతంలో గుట్కాను నియంత్రించేందుకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుట్కాను సరఫరా చేసే ముఠాపై ఇప్పటికే ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేపట్టామని త్వరలోనే గుట్కా సరఫరా చేస్తున్న వారిని పట్టుకుని ఇల్లెందు ప్రాంతంలో గుట్కా విక్రయాలకు అడ్డుకట్ట వేస్తామని అన్నారు.



## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీతారామ నీళ్లు ఇల్లెందు, పినపాక నియోజకవర్గాలకు ఇవ్వాలి

గుండాల, ప్రభాతవార్త: సీతారామ ప్రాజెక్టు నీళ్లని ఇల్లెందు, పినపాక నియోజకవర్గాలకు ఇవ్వాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోర్యం(ఏటీఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం నుంచి గోదావరి నీటిని సీతారామ ప్రాజెక్టు నీటిని మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని అన్నారు. సీతారామ నీటిని మొదటిగా ఏజెన్సీ ప్రాంతాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద రిజర్వాయర్ చేసి ఎత్తిపోతల పథకం ద్వారా గుండాల మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గత పదిహేను రోజులుగా గుండాలమండలానికి సీతారామ ప్రాజెక్టుద్వారా నీటిని అందించాలని చేస్తున్న ఆందోళనకు ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్) మద్దతు తెలిపిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకే చెందిన వారని ఐనప్పటికీ ట్రైబల్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ నిర్ణయాన్ని మార్చుకుని జిల్లా ఏజెన్సీ ప్రాంతాలకు నీటిని అందించాలని లేని పక్షంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు.

## ఆటో,మోటార్స్ వర్కర్స్ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలో ఆటో, మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఇఫ్టూ) రాష్ట్ర 5వ మహాసభలను జులై 21న నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రగతిశీల ఆటో,మెటార్స్ ఫెడరేషన్ ఇల్లెందు బ్రాంచి అధ్యక్షుడు పల్లి సుధాకర్ అన్నారు. రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆదివారం మండలంలోని ముకుందాపురం క్యాంపు సెంటర్లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 25లక్షల మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని సంక్షేమ బోర్డు లేకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హిట్ అండ్ రన్ చట్టం



డ్రైవర్ల పాలిట ఉరితాడుగా మారిందని వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వ హయాంలో రవాణా రంగంపై ఉక్కుపాదం మోపుతున్నారని అందులో బాగంగానే పెనాల్టీలు, అక్రమ వసూళ్ల విచ్చల విడిగా పెంచారని ఆరోపించారు. ఫలితంగా డ్రైవర్లు వాహనాలను నడపాలంటేనే భయంతో రోడ్డెక్కుతున్నారని పేర్కొన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మోటార్ కార్మికులను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21వ తేదీన పోరాటాలకు పురిటిగడ్డ ఇల్లెందులో సంఘం 5వ రాష్ట్ర మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు అధిక సంఖ్యలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నూనే శ్వర్‌రావు, గంగారపు కోటయ్య, రేసు అంజయ్య, జగన్, ఎస్.కే. సైదులు, రవి, శ్రీను పాల్గొన్నారు.

## రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయడండి



గుండాల, ప్రభాతవార్త: ఆటో, మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఇఫ్టూ) రాష్ట్ర 5వ మహాసభలను జులై 21న నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రగతిశీల ఆటో,మెటార్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వర్‌రావు అన్నారు. రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను గుండాల మండల కేంద్రంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో 25లక్షల మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని సంక్షేమ బోర్డు లేకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హిట్ అండ్ రన్ చట్టం డ్రైవర్ల పాలిట ఉరితాడుగా మారిందని వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వ హయాంలో రవాణా రంగంపై ఉక్కుపాదం మోపుతున్నారని అందులో బాగంగానే పెనాల్టీలు, అక్రమ వసూళ్ల విచ్చల విడిగా పెంచారని ఆరోపించారు. ఫలితంగా డ్రైవర్లు వాహనాలను నడపాలంటేనే భయంతో రోడ్డెక్కుతున్నారని పేర్కొన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మోటార్ కార్మికులను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21వ తేదీన పోరాటాలకు పురిటిగడ్డ ఇల్లెందులో సంఘం 5వ రాష్ట్ర మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు అధిక సంఖ్యలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, జిల్లా నాయకులు ఎస్.కే నూనె నాగేశ్వర్‌రావు, రేసు అంజయ్య, జగన్, గద్దం నగేశ్; మెంతిని నాగేశ్; యూకూబ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఎస్టీ వసతి గృహంలో నీటి సమస్య

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పట్టణంలోని బాలికల ఎస్టీ(ఓల్డ్) ఆశ్రమ పాఠశాలలో గత మూడు రోజులుగా నీటి సమస్యతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బాలికల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో నీటి కొరత విషయంలో ఆదివారం విద్యార్థినుల తల్లిదండ్రులు హెచ్ఎం పద్మావతిని ప్రశ్నించారు. గత మూడు రోజులుగా హాస్టల్‌లో నీటి కొరత వల్ల తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్నానం కూడా చేయలేని పరిస్థితులు ఉన్నాయని తమకు ఫోన్ చేసి చెప్పారని తల్లిదండ్రులు అన్నారు. అసలే వార్షకాలం తమ పిల్లలకు ఏమైనా జబ్బులు వస్తే పరిస్థితి ఏమిటని నిలదీశారు. కనీస అవసరాలకై నీటిని అందుబాటులో ఉంచలేకపోతే ఎలా అని అన్నారు. దీనిపై హెచ్ఎం మాట్లాడుతూ మున్సిపాలిటీ పైపులైన రోడ్డు మరమ్మత్తుల్లో బాగంగా పగిలిపోయిందని అందువల్ల తాగునీరు సరఫరా కావడం లేదని ఐనప్పటికీ ట్యాంకర్ల ద్వారా నీటిని



అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. ఎప్పటికప్పటికీ పురపాలక అధికారులకు సమస్యను విన్నవిస్తున్నామని వెంటనే పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేస్తున్నామన్నారు. హాస్టల్‌లో నీటి కొరత లేకుండా అధికారులతో చర్చిస్తున్నామని బోర్లు వేసినా ఫలితం లేదని అన్నారు.

## హాస్టల్ తనిఖీ చేసిన డాక్టర్ మట్టా -వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచండి

**సత్తుపల్లి, జూలై 14, (ప్రభాతవార్త):** సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల, సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాలను ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా గిరిజన బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థినులకు అందుతున్న భోజన సౌకర్యాలను మరియు ప్రభుత్వం అందిస్తున్న మెనూ సక్రమంగా అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.బాలికల వసతి గృహంలోని వారి యొక్క గదుల్లో వసతి సౌకర్యాలను పరిశీలించారు. అలాగే గిరిజన బాలుర సంక్షేమ గృహాన్ని పరిశీలించి ప్రభుత్వం అందించే మెనూ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పై హాస్టల్స్ లోని



విద్యార్థినీ, విద్యార్థులకు మౌలిక వసతులు ఏ వి ధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ దృష్ట్యా హాస్టల్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వార్డెన్లు మాధవి, బజ్జూరు వెంకటేశ్వర్లుకు డా. దయానంద్ సూచించారు. వసతి గృహాలు శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులు ప్రబలవని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా వార్డెన్లను కోరారు. పై రెండు హాస్టల్స్ రికార్డులను పరిశీలించారు. ఎస్సీ బాలుర హాస్టల్ వంటమనిషి గత నాలుగు రోజుల నుండి రావడం లేదని హాజరు పట్టీలో ఆబ్సెంట్ ఉండటంతో వారానికి మూడు రోజులకొకసారి, నాలుగు రోజులకొకసారి వస్తుంటారని ఆ విషయం విద్యార్థులను తెలిపారు. దయానంద్ జిల్లా అధికారులతో మాట్లాడి వంట మనిషి రెగ్యులర్ గా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, ఎండి. కమల్ పాషా, దొడ్డా శ్రీనివాసరావు, చందు తదితరులున్నారు .

## కిష్టారం హరిజన కాలనీవాసులకు శాశ్వత పరిష్కారం చూపండి

**వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన డా. మట్టా, సింగరేణి పీవో**

**సత్తుపల్లి, జూలై 14, (ప్రభాతవార్త):** సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం హరిజన కాలనీలో నివశిస్తున్న కుటుంబాల వారికిబాంబ్ బ్లాస్టింగ్ ప్రభావం మూలంగా ఇళ్లు పెచ్చికలు ఊడి మీద పడుతున్నాయని మాకు శాశ్వత పరిష్కారం చూపించాలని హరిజన కాలనీ వాసులు డా. మట్టా దయానంద్, కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావులను కోరారు. గత కొన్ని రోజుల నుండి పడుతున్న వర్షాల ప్రభావంగా ఇళ్లు పెచ్చికలు ఊడి మీద పడుతున్నాయని ఆదివారం ఉదయం టి. అశోక్ వ్యక్తి ఇల్లు పై నుండి పెచ్చికలు ఊడి మంచం మీద, గది నిండా పడ్డాయని, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేక





పోవడం వల్ల ప్రమాదం తప్పిందని, అలాగే కాలనీలో దాదాపు 100 ఇళ్లకు పైగా ఇదే విధంగా పెచ్చికలు ఊడి పడుతున్నాయని, మాకు సింగరేణి ప్రభావం మూలంగా పడుతున్న ఇబ్బందుల నుండి శాశ్వతంగా పరిష్కారం చూపాలని వారు డా. మట్టా దయానంద్ ను, కిష్టారం పీవో నర్సింహారావులను కాలనీ వాసులను కోరారు. లేని పక్షంలో మా గ్రామం పక్కనే సింగరేణి కోసం నిర్మిస్తున్న క్వార్టర్స్ లను ఆక్రమించుకుంటామని కాలనీ వాసులు కిష్టారం వచ్చిన డా. మట్టా, కిష్టారం పీవోలకు దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తామని డా. మట్టా, పీవో నర్సింహారావులు హామీ ఇచ్చారు. వారి వెంట కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, గ్రామ ప్రముఖులు ఉడతనేని అప్పారావు, మాజీ ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, మధీనా, చెట్టుమల ఇశ్వర్, ఎండి. కమల్ పాషా, హరిజన కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ చేసిన బీసీ నేత

**సత్తుపల్లి, జూలై 14, (ప్రభాతవార్త):** సత్తుపల్లి పట్టణంలోని మసీదు రోడ్డులో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలకు కూర్చునే కుర్చీలను బీసీ సంక్షేమశాఖ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆదివారం అందజేశారు. ఆయన జన్మదినం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీనివాస్ కుర్చీలను అందజేయడం జరిగింది. అనంతరం బీసీ సంఘం కార్యాలయంలో శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో



కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. మట్టా దయానంద్ కేక్ కట్ చేసి పట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణవరపు శ్రీనివాస్ మాకు ఎళ్ల వేళలా సహాయ, సహకారాలు అందించే వ్యక్తులలో ఒకరని , ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ మాతో కలిసి ముందుకు నడిచారని ఏ అవకాశం వచ్చినా శ్రీనివాస్ కుకు సముచిత స్థానం కల్పిస్తానని డా. మట్టా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తేళ్ల రమేష్, మహిళా విభాగం నాయకురాలు తోట సుజలారాణి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, మరీదు ప్రసాద్ పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘం నాయకులు హాజరైనారు.

# వైద్య శిబిరం విజయవంతం

**సత్తుపల్లి, జూలై 14, (ప్రభాతవార్త):** వర్షాకాలం దృష్ట్యా సింగరేణి ప్రభావితా ప్రాంతాలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు సత్తుపల్లి, కిష్టారం, చెరుకుపల్లి, రేజర్ల, అంబేద్కర్ నగర్ గ్రామాల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాలను కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ప్రారంభించారు. సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్; కిష్టారం, చె రుకుపల్లి, సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన పై గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య



శిబిరానికి 239 మందికి ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వివిధ రకాల మందులను ఉచితంగాఅందజేయడం జరిగింది.గ్రామాల్లోని వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సింగరేణి హాస్పిటల్ వైద్యాధికారి డా. నర్సింహారావు ప్రజలకు వివరించారు. ఈ వైద్య శిబిరాల్లో ఎస్ఓ -2 జిఎం కోటిరెడ్డి, కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రి అడిషనల్ సీఈవో డా. ఎ. విక్రరి వందనం, సింగరేణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ వైద్యశిబిరానికి కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రి డా. పి. సుజాత ఆధ్వర్యంలో 6 మంది వైద్య బృందంతో పై ప్రాంతాల్లో వైద్య శిబిరాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టారం గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి, తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



**దమ్మపేట,ఏజెన్సీ,జూలై,14,ప్రభాతవార్త** :బదిలీ చేసిన ఉపాధ్యాయులను సత్వరమే రిలీవ్ చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రమేష్ కుమార్ అన్నారు.ఆదివారం దమ్మపేటలో టిఎస్ యుటిఎఫ్ అధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ బదిలీచేసిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసి,బదిలీ చేసిన ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అలానే లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ పోస్టులను రీ షెడ్యూల్ ఇచ్చి పదోన్నతులు కల్పించాలని,పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసి పిఆర్సి ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు.జిల్లా కమిటి మాట్లాడుతూ పాఠశాలలో సర్వీస్ పర్సన్ ను నియమించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు.317 భాధిత ఉపాధ్యాయుల సమస్యను వెంటనే పరిష్కరించాలని అదే విధంగా పది వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను బీయిడి కలిగిన ఎస్జిటి ఉపాధ్యాయులను కూడా పదోన్నత అవకాశం ఇచ్చి భర్తి చేయలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్.ప్రసాద్,కోశాధికారి ఎం.రామారావు,ఉపాధ్యక్షులు సిఎచ్ కనకదుర్గ,నరేష్,కార్యదర్శులు బి.వినోద్,కే.శ్రీనివాసరావు, జి.శ్రీను,పి.గోవిందరాజు,పి.వెకట నరసింహా,విపత్తి సత్యనారాయణ,జానకి. పాల్గొన్నారు.

## ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



**జనగామ టౌన్, జూలై 14 (ప్రభాతవార్త :** 510 జీవోలో నాలుగువేల మంది ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ఖన్నా తెలిపారు. జనగామలోని సీపీఐ కార్యాలయంలో జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ అల్యాడర్స్ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ఖన్నా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 510జీవోలో నాలుగు వేల మంది ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయంచేస్తానని తెలిపారు. అనంతరం జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ఖన్నాను ఉద్యోగులు అందరూ కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు.

# గురుకుల పాఠశాలల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి





**వైరా,జులై14,(ప్రభాతవార్త):** గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సొంత భవనాలు లేక సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు పేద విద్యార్థులు అవస్థలు పడుతున్నారని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రివర్గం గురుకుల విద్యా సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వైరా మండల పరిధిలోని రెబ్బవరంలో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్‌తో కలిసి సందర్శించారు. 750 మంది బాలికలు ఉన్నా సొంత భవనం లేక సమస్యలు తాండవిస్తున్నాయని, సరిపోను మరుగుదొడ్లు లేదని, పురుగుల బియ్యంతో అన్నం పెడుతున్నారని బాలికల ఆవేదన వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. త్రాగునీరు ఆర్‌వోఆర్ వాటర్‌ప్లాంట్ చెడిపోయి ఆరు నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మత్తులు చేపట్టలేదని, వెంటనే అధికారులు వాటర్‌ప్లాంట్ బాగు చేసి విద్యార్థులకు మంచినీరు అందించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సివిల్‌సప్లై ద్వారా పాఠశాలలకు సన్నబియ్యం సరఫరా చేయాలని స్థానిక వైరా తహశీల్దార్‌ను కోరారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న గురుకుల పాఠశాలల సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేయాలని, సమస్యల పరిష్కారాన్ని కృషి చేపట్టాలని డిమాండ్ చేశారు. గురుకులంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సంబంధించిన అధికారులకు స్పందించకపోతే ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. వీరభద్రంతో పాటు పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోటప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరులు లేక డీలా పడ్డ పంచాయతీలు

## విధుల నిర్వహణలో పంచాయితీ కార్యదర్శుల పాట్లు -దిన దిన గండంగా మారిన వైనం



**కారేపల్లి, జూలై 14, (ప్రభాతవార్త):** పల్లె ప్రగతి పట్టుకొమ్మల్లా నిలిచే గ్రామ పంచాయితీలు నేడు ఆర్థిక వనరులు సక్రమంగా లేక ఆదాయ మార్గాలు కనుమరుగై పంచాయితీల నిర్వహణ భారం కష్టతరంగా మారింది. విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు పరిస్థితి త్రిశంకు స్వర్గంలో మారింది. ఒకవైపు విధులు నిర్వహించడంతో పాటు మరోవైపు పంచాయితీ పర్యవేక్షణలో తమ జీతాలు సైతం వ్యయం చేసి బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంచాయితీలకు జమ అయ్యే పైకం విడుదల కాకపోవడంతో పంచాయితీల రోజు వారి నిర్వహన కష్టతరంగా మారింది. పంచాయితీల నిర్వహణ కార్యదర్శులకు దినదినగండగా మారింది. అధికారుల ఆదేశాల మేరకు రోజువారి పనులు చేయక తప్పట్లేదు. చేయకపోతే నోటీసులు సంజాయిసీలు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇదే పరిస్థితి కొనసాగితే పంచాయితీలు కొనుగోలు చేసిన ట్రాక్టర్లు బ్యాంకులు జప్తు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలంలో 41పంచాయితీలలో ఆదాయ మార్గాలు సన్నగిల్లడంతో నేడు స్వల్ప పనులు చేయాలన్న కార్యదర్శులకు ఇబ్బందికరంగా మారింది. గ్రామ పంచాయితీలలో నిధులు లేక పంచాయితీ కార్యదర్శులే 5నెలలుగా ట్రాక్టర్ డీజిల్‌తో పాటు ఇతరత్రా మరమ్మత్తుల కోసం సొంత డబ్బులను వెచ్చిస్తున్నారు. జీపీ కార్మికులకు కొద్ది నెల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పని చేయడానికి కార్యదర్శులు పడుతున్న కష్టాలు అన్నీ… ఇన్ని కావు…గ్రామ పంచాయితీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి 5నెలలు గడిచిపోయింది. ప్రత్యేక అధికారులు ఉన్నా లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిదులు 5నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24నెలల నుంచి పంచాయితీలకు రావడం లేదు. దీంతో పంచాయితీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామ అభివృద్ధిలో ప్రముఖ భూమిక పోషించే పంచాయితీ కార్యదర్శులు ప్రస్తుత పరిస్థితులలో కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. పంచాయితీ పాలన భారం అంతా పంచాయితీ కార్యదర్శులపైనే పడుతుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమ్మత్తు పనుల నిర్వహణ బాధ్యత సిబ్బంది జీతభత్యాల పన్నుల వసూలు ఆదాయ వ్యయం, లావాదేవీలు నెలవారి చెల్లింపులు తదితర విషయాలన్నీ పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరి అప్పులు చేసి జీపీ బాధ్యత నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కార్యదర్శులు వాపోయారు. పంచాయితీలలో కొనుగోలు చేసినా అవసరమైన డీజిల్‌తో పాటు పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య నిర్వహణ నగ్రిగేషన్ షెడ్లు, చెత్త డంపింగ్‌యార్డులు, స్మశాన వాటిక నిర్వహణ, వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ బాధ్యతలను పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిదులు 5నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24నెలల నుంచి పంచాయితీలకు రావడం లేదు. దీంతో గ్రామ పంచాయితీల ఖాతాలో నిదుల కొరత ఏర్పడింది. జీపీ కార్మికుల జీతాలు ఇవ్వలేక ట్రాక్టర్ల నెలవారీ కేంద్ర కిస్తీలు, కట్టలేక కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వసూలైన పంచాయితీల పన్నులు ఇతర ఆదాయం సాధారణ ఖర్చులకే సరిపోవడం లేదు. ఏదైనా మరమ్మత్తులు అత్యవసర అవసరాలకు పంచాయితీ కార్యదర్శులు తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గాలు లేక నిదులు రాక అటు ప్రత్యేక అధికారులు పట్టించుకోక "అడకత్తెరలో పోకచెక్కలా" కార్యదర్శులు నలిగిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయితీల నిర్వహణకు తక్షణమే నిదులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

### అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తు చేసుకొండి....

**కారేపల్లి, జూలై 14,, (ప్రభాతవార్త):** కారేపల్లి ఆదర్శ పాఠశాలలో గణితం బోధింపటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ అక్తర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6,7,8వ తరగతులకు గణితం బోధించుటకు అవర్లీబెస్ట్ టీచర్ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. గణితంలో బీఎస్సీ లేదా ఎంఎస్సీ, బీఈడీతో పాటు బోధన అనుభవం గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక పీరియడ్‌కు రూ. 182లు చొప్పున నెలకు 100పీరియడ్‌లకు మించకుండా చెల్లించబడునని, ఆసక్తి గల అభ్యర్థులు 19-07-2024 సాయంత్రం 5గంటలలోపు తమ ధృవపత్రాల కాపీలతో పాఠశాలలో ధరఖాస్తులను సమర్పించాలని కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### సాయిబాబాకు అభిషేకాలు



**వైరా,జులై14,(ప్రభాతవార్త):** వైరాలోని సాయినగర్‌లో ఉన్న సాయి మందిరంలో కొనసాగుతున్న గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా నాల్గో రోజు ఆదివారం మందిరంలో తేనే ఆవు నెయ్యితో ఘనంగా నిర్వహించారు. మందిరంలో సాయి చాలీసా విష్ణు సహస్రనామం భజన కార్యక్రమం నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం వైరా పట్టణంలో మాలాధరణ భక్తులు నూకల అన్నపూర్ణ, మాదినేని దుర్గాప్రసాద్, రంగా వాసవి, సునీత, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి నర్సింహారావు, రాయల బాబు, బాబా వారి చిత్రపటాలతో నగర సంకీర్తన నిర్వహించారు. సోమవారం సాయిబాబాకు బస్మాభిషేకం పంచదారతో బాబాకు అభిషేకం బ్రహ్మసూత్ర భవాని శంకరస్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అన్నాభిషేకం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మందిర కార్యక్రమాల్లో మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోసు, మాదినేని దుర్గాప్రసాద్, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు.

### వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

#### శాసనసభ్యులు రాందాస్‌నాయక్



**వైరా,జులై14,(ప్రభాతవార్త):** అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున భారీ వర్షాల నేపద్యంలో నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సూచించారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని తెలిపారు. గ్రామాల్లో పాత ఇళ్ళు, గుడిసెలు, శిలావస్థలో ఉండే నివాసంలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, గ్రామాల్లో పెద్దలు తమ పిల్లలను, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకల్లో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి. గోరువెచ్చని నీటిని త్రాగండి, నిల్వఉంచిన నీటిని ఉపయోగించకండి అని తెలిపారు. సీజన్ వ్యాధులు సోకకుండా చూసుకోండి. ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్లినప్పుడు విష సర్పాలతో జాగ్రత్త ఉండాలని, కాలనీల్లో కరెంటు స్థంభాలను తాకవద్దని తెలిపారు.

## మొక్క పోచమ్మ తల్లి ఆలయంలో ఎస్సై కొండలరావు పూజలు



*తల్లాడ, జులై 14, ప్రభాతవార్త*

బోనాల సందర్భంగా మండల పరిధిలోని నరసింహారావు పేట గ్రామంలో గల మొక్క పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం తల్లాడ ఎస్సై బి. కొండలరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావుపేట, అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాలకు చెందిన పలువురు భక్తులతో పాటు స్థానికులు సూదా నరసింహారావు, కానిస్టేబుల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మొహరం పర్వదిన ఉత్సవాలు



*తల్లాడ, జులై 14, ప్రభాతవార్త*

మొహరం పర్వదినాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన తల్లాడలో ముస్లిం సోదరులు పీర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన పీర్ల సావిడి దర్గా వద్ద గత వారం రోజులుగా మత పెద్దలు, యువకులు, మహిళలు పీర్లను చేతబూని పట్టణ పురవీధుల్లో మేళ తాళాలు, డప్పు వాయిద్యాల నడుమ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్, ఆలయ కమిటీ సభ్యులు షేక్ మెహరాజ్, చాంద్‌పాషా, యాకుబ్‌పాషా, బడే మియా, నన్నేసా,బాబు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## పసికందు మరణంపై సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

### - సత్తుపల్లి డివిజన్ అదనపు వైద్యాధికారి డాక్టర్ సీతారాం

*తల్లాడ, జులై 14, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మరణంపై సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని సత్తుపల్లి డివిజన్ అదనపు వైద్యాధికారి డాక్టర్ సీతారాం స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం తల్లాడ ప్రభుత్వాసుపత్రిలో పసికందు మరణంపై ఆదివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణి మహిళ రెండో కాన్పుకు ఆసుపత్రికి ఎన్ని గంటలకు చేరుకుంది.. ఎన్ని గంటలకు కాన్పు నొప్పులు ప్రారంభమయ్యాయి.. కాన్పు సమయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారు.. ఆ సమయంలో ఎంత మంది ఉన్నారు.. తదితర వివరాలను లిఖిత పూర్వకంగా సేకరించారు. ఉమ్మనీరు పసికందు మృతిచెందడం, తల్లికి రక్తస్రావం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. డెలివరీ కోసం వచ్చిన మహిళను ఒక గంట ముందే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లైతే ఈ పరిస్థితి వచ్చేది కాదని స్పష్టం చేస్తూ తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడాదికి 120 మందికిపైగా డెలివరీలు చేయడం జరుగుతుందని స్పష్టం చేస్తూ విచారణలో సిబ్బంది నిర్లక్ష్యంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, ఒకటి రెండు సంఘటనలతో ప్రజలు అపోహలకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ రత్నమనోహర్, అన్నారుగూడెం వైద్యులు గోపి, సిహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో రేషన్ దందా



*కల్లూరు, జులై 14, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో రేషన్ డీలర్ల వద్ద, లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అర్ధరాత్రి, సెలవు రోజుల్లో ఆంధ్రాకు తరలించే వారి సంఖ్య ఎక్కువైంది. ఇంటింటికి తిరుగుతూ బియ్యం కేజీకి రూ. 10లకు కొనుగోలు చేసి 15వ తేదీ నుండి లోడింగ్ చేసి ఆంధ్రాలోని సరిహద్దు ప్రాంతాలైన వెన్నవల్లి, చిన్నకోరుకొండి, ముగ్గు వెంకటాపురం, ఎర్ర బంజర, ఎర్రబోయినపల్లి సరిహద్దు గ్రామాల వెంబడి మామిడి తోటలలో తరలిస్తున్నారు. మండలంలో సుమారు 15 మంది వ్యాపారులు అక్రమ దందా చేస్తూ డీలర్లకు, అక్రమ వ్యాపారులకు మధ్య సంబంధాలు కొనసాగిస్తూ ప్రతి నెల ఐదో తేదీ నుండి 15వ తేదీ వకు ఈ లావాదేవీలు మండలంలో తెలిసీ తెలియనట్లు సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మరి కొందరు డీలర్ల వద్దవి అమ్ముకుని వెళ్తున్నారు. దొరికితే 6ఏ కేసు, దొరకకపోతే దొర అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

## దోమలకు నిలయాలుగా మారిన ఖాళీ స్థలాలు



*కల్లూరు, జులై 14, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలోని, పరిసర గ్రామాల్లో ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండటం వలన దోమలు పెరిగి విజృంభించి యువతీ యువకులు, వృద్ధులు, పిల్లలు వ్యాధులబారిన పడుతున్నారు. పట్టణంలో గల ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండటం వలన ఆవాస ప్రాంతాల మధ్య ఉండటం వలన చెత్తా చెదారం పేరుకుని పోయి దోమలు పెరగడం వలన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థల యజమానులు పట్టణంలో కొనుగోలు చేసి వేరే ప్రాంతంలో నివాసం ఉండటం వలన అదే ప్రాంతంలో, అదే స్థలంలో గడ్డి బాగా పెరిగి, నీరు నిల్వ ఉండటంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇదే పరిస్థితి కల్లూరు పట్టణంతో పాటు పలు గ్రామాలలో ఉందని ఆయా గ్రామాల ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు స్పందించి ఖాళీ స్థలాల యజమానులపై చర్యలు తీసుకుని దోమల నివారణ నోటీసులు ఇచ్చి ప్రత్యేకమైన చర్యలకు ఆదేశాలివ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## జక్కంపూడిని పరామర్శించిన నాయకులు



*తల్లాడ, జులై 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురికాగా నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కొమ్మినేని ప్రభాకర్‌రావు, గణేశుల రవి, విద్యాసాగర్‌రావు, జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు, అన్నం కోటిరెడ్డి, వెంకటేశ్వరరావు, తూము శ్రీనివాసరావు, అనుమోలు బుద్దిసాగర్, జక్కంపూడి రమేష్, నల్లమోతు కిషోర్, మాగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## కిష్టారం ఓసిని సందర్శించిన డైరెక్టర్



*సత్తుపల్లి, , ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలంలోని కిష్టారం ఓపెన్ కాస్టు గనులను సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) జి. వెంకటేశ్వరరెడ్డి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంతో ఓసీలో బొగ్గు తీసే సమయాల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ఉత్పత్తి వివరాలు, కిష్టారం గ్రామంలో బ్లాస్టింగ్ సమయాల్లో దుమ్ము, దూళి మరియు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు ఆదేశించారు. డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి వెంట కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, కాలరీ మేనేజర్ బుడగం రామకృష్ణ, సర్వే అధికారి డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### - నాటి స్నేహితులతో కళకళలాడిన రంగారావు బంజర్



*పెనుబల్లి, జులై 14, ప్రభాతవార్త*

40 ఏళ్ళ నాటి చిన్ననాటి స్నేహితులు తమ చిన్ననాటి జ్ఞాపకాలు, మధురస్మృతులను నెమరవేస్తూ రంగారావు బంజర్ గ్రామంలో ఆదివారం సందడి చేశారు. పెనుబల్లి మండలం, వియం.బంజర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నాడు పదో తరగతి పూర్తి చేసిన వీరు రంగారావు బంజర్



గ్రామంలోని సోమరాజు సీతారామారావు గృహంలో ఏర్పాటు చేసిన ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం వారు అత్యంత ఆనందభరితంగా గడిపారు. మిత్రులందరు ఒకే చోట కలుసుని నిత్యజీవితంలో వారు కొనసాగిస్తున్న వ్యక్తిగత ఆలోచనలను పంచుకుని, సమాజానికి తమ వంతు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, ఆచంట శ్రీనివాసరావు, మిట్టపల్లి జనార్దన్, కాటినేని శ్రీనివాసరావు, జోనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 12.7 అడుగులకు చేరిన లంకాసాగర్ నీటిమట్టం

*పెనుబల్లి, జులై 14, ప్రభాతవార్త*

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండల పరిధిలోని మధ్య తరహా జలాశయం లంకాసాగర్ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ఆదివారం ఉదయం నాటికి ప్రాజెక్టు నీటి మట్టం 12.7 అడుగుల చేరినట్లు అధికారులు వెల్లడించారు.

# ఉచిత నెలనెలా వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన 19వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 191 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి,డిఎం జనరల్ మెడిసన్), చెవి,ముక్కు, గొంతు వ్యాధి నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్, ఎంబిబిఎస్, డిఎన్‌బి (ఇఎన్‌టి) రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ శిభిరంలో 135 మందికి బిపి, షుగర్ జనరల్ వైద్య సేవలను అందించారు. అలాగే, 18 మంది రోగులకు చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంభందించిన వైద్య సేవలను అందించారు. అంతేకాక, శరత్ మాక్సిజన్ విజన్ వారిచే 38 మందికి కంటి వైద్య పరీక్షలు చేసారు. షుగర్, గ్యాస్, బిపి రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా





ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే.తానీషా, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్ధులు రోగులకు ఇతరత్రా వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, షేక్.జమాల్‌పాషా, ఎస్‌కే.అబ్దుల్ రహీం, వల్లంచెట్ల భాస్కరరావు, కొంగర నారాయణరావు, మంకెనపల్లి నర్సింహారావు, దండా సూర్యనారాయణ, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, సామాల మల్లిఖార్జునరావు, బొడ్డు బాబూరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో చోరికి యత్నం

### -చోరీ యత్నంలో మైనర్ బాలుడు పట్టివేత, ముగ్గురు పరార్

*నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*







నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఆదివారం మధ్యాహ్నం పట్టపగలు నలుగురు దొంగలు చోరికి యత్నించారు. వీరిలో ముగ్గురు దొంగలు పారిపోగా, ఒక్కడు, దోచుకున్న విలువైన సొత్తుతో దొరికి పొయాడు. పారిపోయిన వాళ్ళల్లో ఇద్దరు ఆడవాళ్ళు, ఒక మగ దొంగ ఉన్నారు. దొరికిన దొంగ వయస్సు 14ఏళ్ళ మైనర్ బాలుడు కావడం గమనార్హం. పట్టపగలు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం లోని గ్రిల్స్ కట్ చేసి ప్రధాన దేవాలయం లోకి దొంగలు చొరబడి అమ్మవారి కిరీటం, స్వామి వారి చిన్న వెండి విగ్రహం, వెండి పాదుకలు, శటారి, వెండి గిన్నెలు, బంగారు, వెండి పళ్ళాలు, చామరం, ఇతర విలువైన పూజా సామాగ్రిని అంతా ప్లాస్టిక్ కవర్‌లో మూట కట్టుకుని సదరు నలుగురు దొంగలు పరారై పోతుండగా జరిగిన అలికిడిని చూసిన కొందరు యువకులు వెంటబడి దొంగలను పట్టుకునే ప్రయత్నం చేయగా ముగ్గురు పారిపోయారు. చివరికి 14ఏళ్ళ మైనర్ బాలుడు దొరికిపోయాడు. పట్టుబడిన దొంగను తాళ్ళతో కట్టివేసి, దోచుకున్న విలువైన బంగారు, వెండి వస్తువులను పోలీసు లకు అప్పగించారు. ఎస్సై తోట నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# భద్రాద్రి దేవస్థాన అర్చకులకు సైతం బదిలీలు

### -అర్చకులలో మొదలైన ఆందోళన -నిలిపివేయాలని ఎమ్మెల్యే డా.తెల్లం ద్వారా మంత్రి పొంగులేటికి వినతి
### -సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పొంగులేటి హామీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అర్చకులను బదిలీ చేస్తూ ఇటీవల దేవాదాయ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. బదిలీలు కోరుకున్న వారితో పాటు నాలుగేళ్లకు పైబడి ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులు, అర్చకులకు స్థానచలనం చేసింది. కాగా ఇప్పటి వరకు అర్చకులు మినహా కేవలం శాఖాపరమైన సిబ్బంది మాత్రమే ప్రభుత్వం బదిలీ చేయగా .. ఈ దఫా అర్చకులను సైతం బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో అర్చకులలో ఆందోళన మొదలైంది. ప్రభుత్వ నిర్ణయంపై భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి వైదిక సిబ్బంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలైన యాదాద్రి, భద్రాద్రి వేములవాడ క్షేత్రాలతో సహా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో అర్చకులుగా నిర్వహిస్తున్న వారి జాబితాను ప్రభుత్వం సేకరించడంతో, సదరు దేవాలయాల అర్చకులు సైతం తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆదివారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును కలిసి తమ గోడును విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిను చర వాణి ద్వారా అర్చకులతో మాట్లాడించారు అర్చకులు మాట్లాడుతూ ఆలయాల ఆగమ శాస్త్రాల నుసరించి పూజాధి క్రతువులు చేశామని, ఇప్పుడు బదిలీల పేరిట వేరొక ఆలయానికి పం పితే ఆయా ఆగమశాస్త్రాలను అనుసరించి పూజాది క్రతవులు చేయాల్సి వస్తుందంటూ విన్న వించారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం ఆగమ శాస్త్రానికి విఘాతం కల్పిస్తుందంటూ, కావున బదిలీలను నిలిపివేయాలని కోరారు. సానుకూ లంగా స్పందించిన మంత్రి పొంగులేటి తక్షణ మే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమ స్య పరిష్కారానికి కృషి చేస్తానని అర్చకులకు హామీ ఇచ్చారు.

-మునుపెన్నడూ అర్చకులకు ఇటువంటి బదిలీలు లేవు

అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వైదిక సిబ్బంది ప్రభాతవార్తతో మాట్లాడుతూ ... అర్చకులకు ఇటువంటి స్థానచలనాలు దేవస్థానం ప్రారంభమైన 4 శతాబ్దాల నుంచి కానీ, దేవాదాయ శాఖ ఏర్పడిన నాటి నుంచి లేవని పేర్కొన్నారు. మున్నుపెన్నడూ లేని స్థానచలానాలు అర్చకులకు కూడా కేటాయించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. దేవస్థాన నిర్మాణం అయిన సమయంలో భక్తశ్రీరామదాసు (కంచర్ల గోపన్న) స్వామి వారు తమిళనాడు రాష్ట్రంలోని శ్రీరంగం, కంచి వంటి ప్రాంతాల నుంచి అమరవాది, కోటి, పొడిచేటి, గొట్టిపుల్ల వంశస్తులను దేవస్థాన అర్చకులుగా నియమించారు. నియమించారని అనంతరం తూము నర్సింహాదాసు స్వామి వారు స్వామి వారి నిత్య క్రతువులను దశవిధ ఉత్స వాలుగా రూపొందించారని, ఆ ఉత్స వాలను క్రమం తప్పకుండా భక్తరామదాసు నియమించిన వంశస్తులు నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. అట్టి వంశస్తులైన అర్చకులు నేడు 10వ తరం, 11వ తరం వారు శ్రీస్వామి వారి కైంకర్యాలను నిర్వహిస్తూ వస్తున్నారని తెలియజేశారు. దేవస్థాన కైంకర్యాలలో ఒక్కొక్క దేవస్థానానికి ఒక్కొక్క ఆగమ శాస్త్రం విధంగా క్రతువులు నిర్వహిస్తారని, ఈ నేపథ్యంలో అర్చకులకు సైతం స్థానచలనం జారీ చేసిన ప్రభుత్వం ఉత్తర్వులను నిలిపివేసి ఆగమ శాస్త్రాలను కాపాడాలని విన్నవించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా బోనాల పండుగ



*నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*

ఆషాడమాసంను పురస్కరించుకుని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవులు ఆదివారం నేలకొండపల్లి నందు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పులు, మేళాతాళ్ళాల వాయిదా ్యలతో మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని గ్రామం వెలుపల గల శ్రీగంగమ్మతల్లి దేవాలయం వరకు ఊరేగింపుగా తరలి వెళ్ళి బోనాలు, మొక్కులను సమర్పించారు. యాదవ కులస్తులు ఉత్సా హంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాలమహానాడు సీనియర్ నాయకుడు ఏసు మృతి

*నేలకొండపల్లి, జూలై 14 ప్రభాతవార్త:*



సదాశివపురం గ్రామంకు చెందిన మాలమహనాడు సీనియర్ నాయకుడు బీమాల ఏసు (65) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే ఆదివారం మాలమహనాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటేటి వీరభద్రం, మాలమహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, ఖమ్మం రూరల్ మండల మాలమహనాడు అధ్యక్షుడు పెరుమాళ్ళపల్లి భాస్కర్, నేలకొండపల్లి మండల మాలమహనాడు అధ్యక్ష,కార్యదర్శులు బట్టపోతుల ప్రకాశం, దాసరి స్వామినాధం, మండల మాలమహనాడు మాజీ అధ్యక్షుడు చింతమల్ల మట్టయ్య మృతుడు బీమాల ఏసు భౌతికకాయంను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు బీమాల ఏసు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహనాడు జిల్లా, మండల నాయకులు అవిటి మధు, నోసిన లక్ష్మయ్య, బందెల ప్రసాదు, బీమాల మధు, దుంపల సుధాకర్, బీమాల రాజు, కిషోర్, బాలస్వామి, దేవదాస్, పాలపాటి జోనేష్, నాగయ్య, మాలకొప్పుల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో లైబ్రరీ ఏర్పాటుచేయాలని వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్ పూర్ మండల కేంద్రంలో ఇప్పటివరకు లైబ్రరీ లేదని అందుకు కొత్తగా లైబ్రరీని ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.రియాజ కు వినతిపత్రం అందించినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు. ఆదివారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రియాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేయడంతోపాటు స్టేషన్‌ఘన్‌ఫూర్ మండలకేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని తెలిపి వినతిపత్రం అందించినట్లు సింగపురం వెంకటయ్య తెలిపారు.

# ఢిల్లీ అనుమతులు తీసుకున్నారా ?

**జాతీయ రహదారిపై ఆర్అండ్బి సివిల్ పనులు**

**విద్యుత్ స్తంభం మార్చాలన్నా "ఎన్హెచ్" అప్రూవల్ అవసరం**

**రాష్ట్ర విభాగాలు చట్ట పరిధిలోనే పనిచేస్తున్నాయా**

**పర్మిషన్లపై ప్రశ్నిస్తే గుటకలేస్తున్నారు**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఖమ్మం-దేవరపల్లి వయా అశ్వారావుపేట జాతీయ రహదారిపై రూ.4కోట్ల నిధులతో నడుస్తున్న సివిల్ వర్కులకు "నేషనల్ హైవే అథారిటీస్" వారి అనుమతులున్నాయా ? లేదా ? అనేది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైంది. ఇదే విషయాన్ని ఓ కీలక అధికారి వద్ద కొందరు విలేకర్లు ప్రశ్నిస్తే ఆయన గుటకలేశారు. అంటే ఈ తంతు జరగలేదనేది పెద్దసార్ చెప్పకనే చెప్పారు. ఈ వ్యవహారం చాలా పెద్దస్థాయికి సంబంధించినది. దీన్ని రెండు కోణాల్లో విశ్లేషించాల్సి ఉంటుంది. అదేమిటో చూద్దాం

### నేషనల్ హైవేస్ పర్మిషన్లు లేకపోతే నేరం కాదా

జాతీయ రహదారులుగా నోటిపై చేయబడ్డ ఏ రహదారి విషయంలోనైనా ఇందుకు ఒక ప్రత్యేక చట్టం ఉన్నది. "దిసెంట్రల్ ఆఫ్ నేషనల్ హైవేస్(ల్యాండ్స్ అండ్ట్రాఫిక్) ఏక్ట్-2002" లో చాలా అంశాలున్నాయి. ఎవరుపడితే వారు అడ్డగోలుగా వ్యవహరించకుండా మొత్తం "నేషన్ ఇంట్రస్ట్ దృష్ట్యా" నియంత్రణా నిబంధనలను పగడ్బందీగా ఈ చట్టంలో ఇమిడ్చారు. 6 వ ఛాప్టర్లో ఈ ప్రస్తావన మనకు కనిపిస్తుంది. "రెగ్యులైజేషన్ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆన్ హైవేస్ ల్యాండ్ ఫర్ పబ్లిక్ యుటిలైజ్, డ్రెయన్స్, ఎక్స్ట్రా" అనే శీర్షికతో 6 వ అధ్యాయాన్ని కేటాయించి అందులో ముఖ్యమైన నిబంధనలను స్పష్టంగా పొందుపరిచారు. జాతీయ రహదారుల లిమిట్స్లో ఏదేని నిర్మాణాలు, సంస్థాపనలు (ఇన్స్టాలేషన్స్), విద్యుత్-టెలిఫోన్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు పిల్లర్లు, ఎడ్వర్టయిజ్మెంట్ టవర్లు, అండర్గ్రౌండ్ కేబుళ్ళు, పైపులు, టెలిఫోన్ బాక్స్లు, తదితర సామాగ్రి షిఫ్టింగ్లు లేదా మరమ్మతులు.., అలానే ట్రామ్వేస్-రైల్వేలైన్లు మురుగునీరు ప్రవాహానికోసం నిర్మించే "డ్రెయిన్ల నిర్మాణం" ఇలా ఏది చేయాలన్నా.,నేషనల్ హైవేస్ అథారిటీస్కి అనుమతి కోసం విధిగా దరఖాస్తు చేయాలి. అందుకు అప్రూవల్ వస్తేనే తప్ప, ఎన్హెచ్ మీద ఎవరూ ఎలాంటి సొంత పెత్తనాలు చేయకూడదు. నేషనల్ హైవేస్ అథారిటీ గానీ, ఈ అథారిటీ అనుమతించిన ఏదేని వ్యక్తులు వ్యవస్థలు మాత్రమే అందుకు అర్హత కలిగి ఉంటారని చట్టంలోని సెక్షన్(1) చెప్పింది. ఒకవేళ ఈ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే సెక్షన్(3) సెక్షన్(27) ద్వారా ట్రాఫిక్కు అంతరాయం కలిగించడం లేదా జాతీయ రహదారుల స్థిరాస్థులకు భంగం కలిగినా చదరపుమీటర్ ఒక్కంటికి రూ.500 చార్జిచేసి వసూలు చేస్తారు. అంతేకాదు కోడ్ఆఫ్క్రిమినల్ప్రొసీజర్ 1973 (2ఆఫ్1974) ద్వారా ఏడాది జైలుశిక్ష కూడా ఉంటుంది. మరి ఇంత కఠినంగా చట్టాలున్నప్పుడు జాతీయ రహదారులపై నిర్భయంగా సివిల్ వర్కుల మంజూరీలు, నిర్మాణాలు, బిల్లుల చెల్లింపులు జరపడం తెంపరితనమే అవుతుందనే వాదనలున్నాయి.

### జాప్యంతో ప్రజలు ఇబ్బంది పడతారు

ఐతే పట్టణాలు-గ్రామాల గుండా జాతీయ రహదారులు వెళుతున్నప్పుడు ఆ ప్రదేశాల్లో నివసించే ప్రజలకు అనేక అవసరాలుంటాయి. రోడ్లమధ్య డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, డ్రెయిన్ నిర్మాణాలు, లేదా కొత్త అప్రోచ్లు, ఏదేని ప్రైవేటు ఆస్థుల విక్రయాలు వంటి అత్యవసరాలు అనేకం ఎదురవుతుంటాయి. మరి ప్రతీ దానికీ ఢిల్లీలోని జాతీయ రహదారుల సంస్థకు దరఖాస్తు చేసి, వారి అనుమతి వస్తేనే తప్ప ఇక్కడ కాలుకదపరాదనే నిబంధన ఆచరణలో ఎంతవరకూ సాధ్యమనేది కూడా ప్రశ్నార్ధకమే. కాబట్టి రాష్ట్ర పరిధిలోని ఆర్అండ్బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు అర్జంట్గా తీసుకోవాల్సిన, మంజూరు పొందాల్సిన అనేక సామూహిక అవసరాలు అనివార్యమౌతాయి. కాబట్టి చట్ట పరిధిలోనే అంతా జరగాలంటే ప్రజలు ఇబ్బందులు పడతారని, ఆ చట్టాలనీ పనిచేయాల్సింది ప్రజాహితంకోసమే కదా అనే అభిప్రాయాలతో అందరూ ఏకీభవించాల్సిందే. ,పై పంక్తిలో పేర్కొన్నట్లు ఇది రెండవ కోణం.



## పాలేరులో పర్యటించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, జులై 14, ప్రభాతవార్త:**

పాలేరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు హైవే రోడ్డులో పక్కన వెళ్తుండగా ప్రజలను చూసి కారు ఆపి సరదాగా గ్రామ ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అతి కొద్దిరోజుల్లోనే మీ ప్రతి సమస్యను నెరవేరుస్తానని మంత్రి శ్రీనన్న వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యరసాని శివశంకర్రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి అంబేద్కర్, ఉప అధ్యక్షుడు పిల్లికండ్ల శేఖర్, సోమనబోయిన సత్యనారాయణ, జెసిబి లింగయ్య, గుడిబోయిన లింగయ్య, పెద్ద రాంబాబు, చిన్న రాంబాబు, జియస్జి, ఏటుకూరి భాస్కర్రావు, రాజు, అశోక్, వెంకటేశ్వర్లు, ఐలయ్య, గోపి, రామ్, పుల్లయ్య, చందు, గణేష్, మ్యాక్స్, జయంత్రవి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీ మహంకాళి ఛాముండేశ్వరి అమ్మవారి బోనాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామం పరిధిలోని హైవే రోడ్డు పక్కన గల స్వయంభుగా వెలసి నటువంటి శ్రీశ్రీశ్రీ మహంకాళి ఛాముండేశ్వరి అమ్మవారి ఆషాద మాస బోనాలు వైభవంగా జరిగాయి. వివిధ గ్రామ మహిళలు, భక్తులు ఆదివారం అష్టమిని పురస్కరించుకుని అమ్మవారి అనుగ్రహం కొరకు ప్రతి ఏటా ఆషాడ మాసంలో ఆచారం ప్రకారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు యశ్వంత్ శర్మ, రాఘవశర్మలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అపక శంకర్, వివిధకమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# గోదావరి వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుండాలి**

**-ముంపు బాధిత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి**

**-గోదావరి వరదలు పెరగకముందే కరకట్ట నిర్మాణ పూర్తి కావాలి**

**-పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**





**భద్రాచలం, ప్రభాతవార్త :**

గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున సంబంధిత అధికారులు ముందు జాగ్రత్త చర్యగా అప్రమత్తంగా ఉండి, ప్రజలు గోదావరి ముంపు భారిన పడకుండా చూడాలని, అలాగే చిన్న వర్షానికి భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో వరద నీరు ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని గోదావరి వరదలు వచ్చే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ముందుగా విస్తా కాంప్లెక్స్లోని వరదలకు సంబంధించిన పంపింగ్ మోటార్లను, ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను పరిశీలించి, గోదావరిలోని వరద అంచనాను బట్టి సీడబ్ల్యూసీ అధికారులు, మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లు ప్రత్యేకంగా అమర్చిన మోటార్ల ద్వారా నీటిని గోదావరిలోకి వదిలివేస్తూ ఉండాలని, అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలకు సంబంధిత సెక్టరల్ ఆఫీసర్లు ఇప్పటి నుంచే వారికి తెలియజేస్తూ ఉండాలని ఏ మాత్రం గోదావరి వరద పెరిగిన వెంటనే వారిని పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అన్ని ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. విస్తా కాంప్లెక్స్లోని గోదావరి నీటిలోకి వదిలే అమర్చిన మోటార్లను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్ పక్కన ఉన్న డ్రైనేజీ పరిసరాలను ఆయన పరిశీలించి డ్రైనేజీలో చెత్త పేరుకు పోకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని, భద్రాచలం పట్టణ ప్రాంతాలోని చుట్టుపక్కల డ్రైనేజీలలో చెత్త పేరుకుపోవడం వలన నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నందున, అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను ఆయన సందర్శించి, కరకట్ట నిర్మానం పనులు ఎంత వరకు పూర్తి అయినవి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి వరదలు పెరగకముందే కరకట్ట నిర్మాణ పూర్తి కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మించే కరకట్ట పనులను ఆయన స్వయంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం పట్టణం, వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులలో తరలించడానికి కొత్తగా నిర్మాణం చేపట్టే డంపింగ్ యార్డ్ను ఆయన పరిశీలించారు. శ్రీసీతారామ చంద్రస్వామి వారు కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుంచే కాక వివిధ జిల్లాల నుంచి ప్రతి రోజు ముఖ్యంగా సెలవు దినాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, భక్తులు, పట్టణ ప్రజలు పడవేసే చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి తప్పనిసరిగా డంపింగ్ యార్డులోనే వేయాలని, అందుకు గ్రామపంచాయతీ ఈవో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నడుస్తుంన్నందున చెత్త ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయి దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి రోజు భద్రాచలం పట్టణంలో, వార్డులలో ఉన్న రోడ్లపై ఉన్న చెత్తను తప్పనిసరిగా తొలగించి డంపింగ్ యార్డులలో వేయాలని అన్నారు. గ్రామపంచాయతీ ఈవో ప్రతి రోజు తప్పనిసరిగా వార్డులను పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తొలగిస్తున్నది, లేనిది పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. అలాగే డ్రైనేజీలలో పూడికను కూడా తప్పనిసరిగా తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఆర్ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.